నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
మంగళవారం | జూలై 02. 2024 | www.navatelangana.com

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రిన్సిపల్ కెప్టెన్. డాక్టర్. ఎం. విజయ్ కుమార్

నవతెలంగాణ-మహబూబ్ నగర్

స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో 19 అతిథి అధ్యాపకుల నియామకానికి కమిషనర్ ఆఫ్ కాలేజీఏట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కెప్టెన్. డాక్టర్.ఎం.విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.అరబిక్ -1,ఇంగ్లీష్-3, సంస్కృతం-1,ఉర్దూ-1,కామర్స్-1,కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్-5, స్టాటిస్టిక్స్-1,బయోటెక్నాలజీ-1, మైక్రోబయాలజీ-1,జువాలజీ-2, ఎకనామిక్స్(ఉర్దూ మీడియం)-1, పొలిటికల్ సైన్స్ (ఉర్దూ మీడియం)-1, సబ్జెక్టుల్లో ఖాళీలు ఉన్నాయన్నారు. వీటి భర్తీకి సంబంధిత సబ్జెక్టు పీజీలో 55శాతం జనరల్, 50శాతం ఎస్ టి,ఎస్సి,అభ్యర్థులకు, పీహెచ్డీ, నెట్, సెట్, వంటి అదనపు అర్హతలు గల వారికి ప్రాధాన్యత గలదు. దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేదీ ఈ నెల మూడవ తేదీ వరకు కళాశాలలో సాయంత్రం ఐదు గంటల లోపు నమోదు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

రైతు భరోసా రైతులకే వర్తింపజేయాలి

నవతెలంగాణ- బాలానగర్



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా కేంద్రం రైతులకే వర్తింపజేయాలని బాలానగర్ మండల సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారంఈ సమావేశం ప్రాథమిక వ్యవ సాయ సహకార కేంద్రంలో నిర్వహించారు. జిల్లా కోపంటివ్ సొసైటీ అధికారి పద్మ,అగ్రికల్చర్ ఏడి అంజనేయులు, ఏవో ప్రశాంత్ రెడ్డి.అసలైన రైతులకే రైతు భరోసా ను వర్తించేటట్లు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని రైతులు సర్వసభ్య సమావేశం దృష్టికి తెచ్చారు.రైతు భరోసా కౌలు రైతులకు కూడా వర్తింపజేసే విధంగా ప్రభుత్వం చేయాలని రైతులు కోరారు. ఉపాధ్యక్షులు ప్రతాప్. సీఈఓ శ్యాంసుందర్ పలు రైతులు పాల్గొని సూచనలను సలహాలు చేశారు.

ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి: కలెక్టర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి అందిన ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో వివిధ శాఖల జిల్లా అధికారులను సమావేశం నిర్వహించి ప్రజావాణి కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్‌కు అందచేశారు. ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్ ఆయా ఫిర్యాదులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ముఖ్యంగా మహబూబ్ నగర్ మున్సిపాలి టీ,బి.సి.,సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాలలు,సర్వే ల్యాండ్ రికార్డ్స్,కార్మిక శాఖ లు,ఇతర శాఖలకు సంబంధించిన పిర్యాదులు ప్రజల నుండి స్వీకరించారు.ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు,డి.అర్. ఓ కెవివిరవి కుమార్,జెడ్పీసీ. ఈ.ఓ రాఘవేంద్ర రావు,డి.అర్‌డిఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి - కలెక్టర్

నవ తెలంగాణ- మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశం హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 78 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలపై ఇతర సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.వివిధ మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, జిల్లాకు చెందిన అన్ని శాఖల అధికారులు, పాల్గొన్నారు

సివిల్స్ అభ్యర్థులకు 10 నెలల ఉచిత శిక్షణ

నవతెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారా హిల్స్, హైదరాబాద్ నందు నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ 10 నెలల ఉచిత శిక్షణకు, ఉమ్మడి జిల్లా నందు గల ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ అభ్యర్థులు వెబ్ సైటు %http://tsstudycircle.co.in% నందు తేది:10.07.2024 లోపు ఆన్ లైన్ దరఖాస్తులను చేసుకోవాలని జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీ కాడం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుంచి రాత పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారని తెలిపారు. అభ్యర్థులు జనరల్/ప్రొఫెషనల్ డిగ్రీ నందు ఉత్తీర్ణులై, వారి తల్లి తండ్రుల వార్షిక ఆదాయం 3.00 లక్షలకు మించరాదని తెలిపారు. ప్రవేశ పరీక్ష హైదరాబాద్ నందు తేది: 21.07.2024 న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఉంటుందన్నారు. అదే విధంగా ప్రవేశ పరీక్ష పేపర్ కేవలం ఇంగ్లీష్ మీడియంలో మాత్రమే 300 మార్కులకు (నెగెటివ్ మార్కింగ్ పద్ధతి) నిర్వహిస్తారన్నారు. అభ్యర్థులకు వచ్చిన మెరిట్ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతి అనగా ఎస్సీ లకు 75శాతం, ఎస్టీ లకు 10శాతం, బీసీ లకు 15శాతం ప్రకారంగా ఎంపిక చేస్తారని తెలిపారు. మొత్తంగా అమ్మాయిలకు 33.33శాతం సీట్లు రిజర్వ్ అయి ఉంటాయని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు స్టడీ సర్కిల్, బంజారా హిల్స్ నందు 10 నెలల పాటు సివిల్స్ ఈ షార్ట్ శిక్షణ ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు నోటిఫికేషన్‌ను వెబ్సైటు నందు %http://tsstudy circle. co.in% చూడగలరు. ఇతర వివరాలకు040 23546552, 9885929862 8977340006 నెంబరును సంప్రదించగలరని ఆయన తెలిపారు.

బొటానికల్ గార్డెను ఎస్పీ సందర్శన



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల డిగ్రీ కళాశాలలోని బొటానికల్ గార్డెను సందర్శించిన ఎస్పీ పరవస్తు మధుకర్ స్వామి స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల లో ఉన్న తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను హైదరాబాద్ లోని అంబర్ పేట పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పరవస్తు మధుకర్ స్వామి (సుపెరింటెండ్ ఆఫ్ పోలీస్) సందర్శించారు. వీరిని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, గార్డెన్ సమన్వయకర్త డా. సదాశివయ్య మొక్కతో తయారు చేసిన బొకే తో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గార్డెన్ లోని వివిధ భాగాలను సందర్శించి మొక్కలను ఎలా సంరక్షిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇలాంటి అద్భుతమైన గార్డెన్ ఉండటం ఒక గొప్ప విషయమన్నారు. పోలీసు శిక్షణా కళాశాలలో కూడా గార్డెన్ పెంచడానికి సదాశివయ్య సహాయ సహకారాలు అవసరం అని అక్కడికి విచ్చేసి తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని ఆహ్వానించారు. బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్ లో నిల్వచేసిన అతిపెద్ద జెర్రిపోతు, పాము, కుబుసం చూసి అభినందించారు. సర్పరక్షణ గురించి తెలుసుకున్నారు. గార్డెన్ లో పెంచుతున్న ఔషధ మొక్కల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరికి గార్డెన్ లో పెంచుతున్న సీతా అశోక, విషముష్టి, బుడదర్మి మొక్కలను వైస్ ప్రిన్సిపాల్ సదాశివయ్య అందజేశారు.కార్యక్రమంలోలయన్స్ క్లబ్ హైదరాబాద్ రీజినల్ చైర్మన్ రఘునాథ రెడ్డి, శ్రీనివాసులు, గార్డెన్ కోఆర్డినేటర్ సదాశివయ్య, వాలంటీర్లు రాహుల్, నవనీత్, ఇందు, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

జులై 3న డిఎంఈ ముట్టడి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు,ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు వేతనాలు పెంపుకై ఈనెల మూడవ తేదీన చలో హైదరాబాద్ పేరుతో తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఈ) కార్యాలయాన్ని వేలాది మందితో ముట్టడిస్తున్నామని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు. సోమవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.జీవన్, ప్రభుత్వ మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్.రమేష్ లకు అనుమతి లెటర్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో మార్పు పేరుతో కొత్తగా కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వమైన ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య భద్రత పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికుల జీతాలు పెంచి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బ్రాంచ్ ఏఐటీయూసీ యూనియన్ నేతలు,కార్మికులు బి.చెన్నయ్య,జే. నరసింహ,మొగులన్న, శ్రీనివాసరెడ్డి భీమయ్య, సాయి ప్రకాష్, శ్రీనివాస్, తిరుపతి,ఎస్.పద్మవరలక్ష్మి, అంజమ్మ,మీనా, లక్ష్మమ్మ జంగమ్మ చిట్టెమ్మ,లక్ష్మీ, నాగమ్మ,సువర్ణ,బాలమణి,కృష్ణమ్మ యాదమ్మ పాల్గొన్నారు.

ఇళ్లు కూలి ఒకే ఇంట్లో

నలుగురు మృతి

నాగర్ కర్నూల్ జిల్లా మండల పరిధిలోని వనపట్ల గ్రామంలో మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందారు. గొడుగు భాస్కర్ భార్య పద్మ (28).భార్యాభర్తలు వీరికి ఇద్దరు కూతుర్లు పప్పీ(6) వసంత(7) కుమారుడు విక్కీ ఏడాది ఉన్నారు. భాస్కర్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. రోజులాగే ఇంట్లో పడుకున్నారు. ఆదివారం కురిసిన భారీ వర్షానికి అర్ధరాత్రి ఇంటి పైకప్పు కూలి తల్లి ఇద్దరు కూతుర్లు,ఒక కుమారుడు అక్కడికక్కడ మృతి చెందారు. తండ్రి భాస్కర్ పరిస్థితి విషమంగా ఉండడంతో నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

- నాగర్‌కూల్ మండలం వనపట్లలో ఘటన
- 50 ఏళ్లక్రితం నాటి పాత ఇళ్లు
- తల్లీతో పాటు చనిపోయిన ముగ్గురు పిల్లాలు
- ఆదివారం కురిసి వర్షంతో ఘోరం
- నాలుగు లక్షల పరిహారం బదావత్ సంతోష్, నాగర్‌కర్నూల్
- మృతి చెందిన కుటుంబానికి రూ. 20 పరిహారం చెల్లించాలి
- సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు





నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఇల్లు కూలి ఒకే ఇంట్లో తల్లితో సహ నలుగురు మృతి చెందిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా వనపట్ల గ్రామంలో చోటు చేసుకున్నది. కుటుంభ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తీవ్ర గాయాలతో తండ్రి భాస్కర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆటో నడుపకుంటూ... జీవనం సాగిస్తున్న పేద కుటుంబం భాస్కర్‌ది. పొద్దస్తమానం పనులకు పోయిన వారు ఆదివారంరాత్రి రాత్రి తిన్న తర్వాత పాత ఇంట్లోనే నిద్ర పోయారు. రాత్రి కురిసిన భారీ వర్షానికి మట్టి ఇల్లు కూలి నలుగురు కుటుంభ సభ్యులు మృతి చెందారు. తల్లి గొడుగు పద్మ (26) పెద్ద కూతురు తేజస్విని (9) రెండో కూతురు వసంత(6), నాలుగో సంతానం అయిన విక్కీ (9నెలలు) నల్గురు అక్కడికక్కడే మృతి చెందారు. తండ్రి భాస్కర్‌కు తీవ్ర గాయాలైనా వారిని నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నారు. భాస్కర్ ఆటో నడుపుతుండాగా భార్య పద్మ వ్యవసాయ పనులకు కూలీకి కుటుంబాన్ని పోషించేది.వీరు గతంలో అనక సార్లు పక్కా ఇంటికోసం అధికారుల చుట్టూ తిరిగారని కుటుంభ సభ్యులు చెబుతున్నారు.

బాధిత కుటుంబానికి రూ. 20 లక్షలు పరిహారం చెల్లించాలి

నాగర్‌కర్నూల్ మండలం వనపట్ల గ్రామంలో ఇల్లు కూలి చనిపోయిన కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి. రూ. 20 లక్షలు ఇచ్చి బాధితుడు భాస్కర్‌కు ఆధు నిక వైద్యం అందించాలి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ ఘటన జరిగిందని తెలుస్తోంది. అధికారులు ముందే గుర్తించి మట్టి ఇంటిలో నివసించే వారిని తరలించే యత్నం చేస్తే...ప్రమాదం జరిగేది కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం పాత మట్టి ఇంట్లో ఉంటున్న వారిని ఇతర ఆవాసాలకు మార్చాలి.



బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం.

బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం. ముఖ్యంగా గాయాలతో బయట పడిన భాస్కర్‌కు ఆదునిక వైద్యంతో పాటు నాలుగు లక్షలు అందజేస్తాం. వైద్యులు బాధితునికి ఆధునిక వైద్యం అందిస్తున్నారు.ఒకే కుటుంభంలో నల్గురు చనిపోవడం దురదృష్టకరం. వర్షాలు వస్తున్నందున మట్టి మిద్దెలో నివసిస్తున్న వారు జాగ్రతగా ఉండాలని సూచించారు.

బదావత్ సంతోష్ కలెక్టర్, నాగర్‌కర్నూల్

పరిశ్రమలకు అనుమతులను సకాలంలో అందించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయం లో సకాలం లో అందజెయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిసంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లోజిల్లా కలెక్టర్ పారిశ్రామికాభివృద్ధి, పరిశ్రమలకు అందించే ప్రోత్సాహక అంశాలపై జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో టి.జి. ఐ పాస్ ద్వారా జిల్లాలో ఏర్పాటు చేయనున్న పరిశ్రమలకు కావల్సిన అనుమతులు, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సత్వరమే అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో కాలుష్య నియంత్రణ మండలి ద్వారా 4 పరిశ్రమలకు,విద్యుత్ శాఖ ద్వారా 1,టౌన్ ఆండ్ కంట్రీ ప్లానింగ్ 1, బాయిలర్స్ శాఖ1, పరిశ్రమలకు అనుమతులు నిర్దేశిత సమయం లోగా మంజూరు చేయాలని ఆమె సూచించారు.జిల్లాలో టి.ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ ఔత్సాహికులు నెలకొల్పిన సేవా రంగం లో 15 యూనిట్లకు 50 లక్షల 81 వేల 178 రూ. ల పెట్టుబడి రాయితిని కలెక్టర్ మంజూరు చేశారు. ఈ సమావేశంలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి. బాబూ రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ కల్వ భాస్కర్,టి.ఎస్. ఐ. ఐ. సి మేనేజర్ విజయ్ కుమార్,భూగర్భ జల వనరుల శాఖ డి.డి.రాజేందర్ కుమార్,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఛత్రు నాయక్,జిల్లా అగ్నిమాపక అధికారి కిషోర్,కార్మిక శాఖ సహాయ కమిషనర్ స్వామి,విద్యుత్ శాఖ డి. ఈ. చంద్ర మౌళి,టౌన్ కంట్రీ ప్లానింగ్ అధికారి శేఖర్ ,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్, ఎస్.సి.కార్పొరేషన్ ఈ.డి.హరినాథ్ రెడ్డి,కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ సహాయ ఇంజినీర్ కె.సాయి దివ్య తదితరులు పాల్గొన్నారు .

ప్రభుత్వ కార్యక్రమాలలోఅధికారులు అప్రమత్తంగా ఉండాలి

జులై 1 నుండి ఆగస్ట్ 31 వరకు స్టాఫ్ డయేరియా కార్యక్రమం, వనం మహోత్సవం కార్యక్రమం, వర్షాలు కురుస్తున్న వేళ అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ జులై 1 నుండి ఆగస్టు 31 వరకు జిల్లాలో 'స్టాఫ్ డయేరియా" కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.చిన్నారుల్లో 0 నుండి 5 సంవత్సరాల వయసు గల వారిలో డయేరియా మరణాలు జరుగకుండా ఉద్దేశంతో రాష్ట్ర ఆరోగ్యకుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నుండి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా 5 సంవత్సరం లోపు చిన్నారుల కు ఇంటింటి ద్వారా ఓ.అర్.ఎస్.ప్యాకెట్ లు,జింక్ ట్యాబ్లెట్‌లు పంపిణీ తో పాటు, గ్రామాలు,పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో విద్యార్థినీ,విద్యార్థులకు చేతుల పరిశుభ్రత పై అవగాహన కలిగించాలని విద్యా శాఖ అధికారులకు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.కాచి చల్లార్చిన నీటిని,వేడి ఆహార పదార్థాలను భుజించాలని సూచించారు. గ్రామాల్లో పంచాయతీ శాఖ, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ లు పారిశుధ్య చర్యలు చేపట్టాలని, పాగింగ్,నీటి ట్యాంకు లను పరిశుభ్రం చేయడం, వాటర్ లీకేజీ లను అరికట్టి సురక్షిత త్రాగు నీటిని అందించాలని ఆదేశించారు.జిల్లాలో వర్షాల వలనపాత,శిథిల,మట్టి భవనాలు ఉంటే గోడలు కూలి ప్రాణ నష్టం సంభవించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా విస్తృతంగా లక్ష్యం మేరకు ఆయా శాఖలు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారులు మండలం లో పర్యటించి వన మహోత్సవం కార్యక్రమం సమీక్షించాలని,ఆయా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యం మేరకు నాటేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా చేపట్టిన మొదటి,రెండవ దశ లో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు మిగిలినవి ఆయా మండలంలకు నిర్దేశించిన సమయం లోగా పూర్తి చేయాలని అన్నారు.ఇంజనీరింగ్ శాఖల అధికారులు పూర్తి చేసిన పనులు ఎం.బి.రికార్డు చేయాలని,ఎం.బి.రికార్డు ఆధారంగాచెల్లింపులు చేయాలని ఆదేశించారు.రూర్బన్ కింద కొనసాగుతున్న పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు అప్లోడ్ చేయాలని ఆమె ఆదేశించారు సి.ఎం.ప్రజావాణి ఫిర్యాదులు అత్యంత ప్రాదాన్యత నిచ్చి వెంటనే స్పందించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సి.ఎం. ప్రజావాణి 41,ప్రజా వాణి కార్యక్రమం లో 98 దరఖాస్తులు పెండింగ్ ఆయా శాఖల వారీగా పెండింగ్ లో నున్నట్లు, వాటిని సత్వరం పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు,డి.అర్. ఓ కె.వీవీ. రవి కుమార్,జేడ్పీఈ. ఓ రాఘవేంద్ర రావు,డి.అర్.డి. ఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఇకపై ఫోన్ పే, గూగుల్ పేలలో కరెంటు బిల్లులు కట్టరాదు: ఏఈ సుజాత

నవతెలంగాణ- బాలానగర్

తెలంగాణలోని విద్యుత్ వినియోగదారులకు టీజీఎస్పీడీసీఎల్ కీలక రిక్వెస్ట్ చేసిందని.. ఇకపై కరెంట్ బిల్లులు టీజీఎస్పీడీసీఎల్ వెబ్సైట్ లేదా టీజీఎస్పీడీసీఎల్ మొబైల్ యాప్ లలో మాత్రమే చెల్లించాలని రాజాపూర్ మండల విద్యుత్ శాఖ ఏఈ సుజాత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్బీఐ ఆదేశాల ప్రకారం, సర్వీస్ ప్రొవైడర్లు అనగా,ఫోన్‌పే, గూగుల్ పే,అమెజాన్‌పే, పేటీఎం బ్యాంకులు జూలై 1 నుంచి టీజీఎస్పీడీసీఎల్ కు సంబందించిన విద్యుత్ బిల్లులను అంగీకరించడం నిలిపివేశాయని ఆమె తెలిపారు.వినియోగదారులందరూ దయచేసి టీజీఎస్పీడీసీఎల్ వెబ్సైట్ లేదా టీజీఎస్పీడీసీఎల్ మొబైల్ యాప్ ద్వారా నెలవారీ కరెంట్ బిల్లు చెల్లింపులను చేయవలసిందిగా ఆమె కోరారు.గతంలో ఈ విద్యుత్ బిల్లులు గ్రామాల్లోని కరెంట్ ఆఫీస్ కి వెళ్లి చెల్లించేవారని, తర్వాత ఈ-సేవ, మీ-సేవలు అందుబాటులోకి వచ్చాక.. ఆన్ లైన్ సెంటర్లకు వెళ్లి చెల్లించడం మొదలు పెట్టారన్నారు.టెక్నాలజీ మరింత పెరిగాక ఆన్ లైన్ సర్వీస్ ప్రొవైడర్లు అందుబాటులోకి వచ్చాయని, ఇప్పుడు విద్యుత్ బిల్లులు సహా ఇతర బిల్లులు ఇంటి వద్ద నుంచే చెల్లించే సదుపాయం ఉందన్నారు.ఇటీవల సవరించిన ఆర్బీఐ నిబంధనల ప్రకారం ఆన్ లైన్ సర్వీస్ ప్రొవైడర్లు విద్యుత్ బిల్లులను అంగీకరించడం నిలిపివేశాయని... దీంతో ఇప్పటినుంచి విద్యుత్ బిల్లులు కేవలం విద్యుత్ శాఖ కు చెందిన యాప్ ల ద్వారా లేదా నేరుగా విద్యుత్ శాఖకు చెందిన ఆఫీస్ ల వద్ద మాత్రమే చెల్లించాలని విద్యుత్ శాఖ ఏఈ సుజాత కోరారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

- తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నాగన్న

నవ తెలంగాణ -హన్వాడ



గ్రామపంచాయతీలో పనిచేసే పంచాయతీ కార్మికుల కు కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బి నాగన్న తెలిపారు సోమవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కర్ణాటక రాష్ట్ర సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమన్వయకర్త మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా బి నాగన్న మాట్లాడుతూ మండలంలో ఏ పంచాయతీలో కూడా కనీస వేతనాలు అమలు లేవన్నారు. ఒక వ్యక్తి తీసుకుంటున్న జీతభత్యాలను ఇద్దరు ముగ్గురు తీసుకుంటున్నారని అన్నారు దీని వల్ల వారి కుటుంబాల్లో ఎంతో ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఇచ్చే వేతనాలు రెగ్యులర్గా ఇవ్వడం లేదని ఇప్పటికే ఆరు నెలలు అయినా వారికి వేతనాలు అందడం లేదని అన్నారు కర్ణాటక రాష్ట్ర యూనియన్ నాయకులు మల్లికార్జున గారు మాట్లాడుతూ కర్ణాటక పారిశుద్ధ కార్మికుల స్థితిగతులను వివరించారు సమస్యలు ఒకే విధంగా ఉన్నప్పటికీ వేతనాలు సీనియర్ ని బట్టి పెంపుదల చేయడం జరుగుతుందని అన్నారు తెలంగాణలో కార్మికుల సమస్యల పట్ల చట్టబద్ధంగా పోరాడే ందుకు తెలంగాణ సారీస్ వర్కర్స్ యూనియన్ పని చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి నాగన్న తెలిపారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు వెంకటేష్ తెలంగాణ సర్వీసు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వాతి పారిశుధ్య కార్మికులు బాలమ్మ రామేశ్వరీ బాల కృష్ణయ్య వెంకట రాములు, చిన్నయ్య కార్మికులు పాల్గొన్నారు.

ఉద్యమ దిక్సూచి 'కొరటాల సత్యనారాయణ'



నవతెలంగాణ- మహబూబ్ నగర్

కార్మిక కర్షక ఉద్యమాలకు దిక్సూచిగా మాజీ పొలిటి బ్యూరో సభ్యులు కొరటాల సత్యనారాయణ నిలిచారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. సోమవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో సీపీఐ(ఎం)అగ్రనేత పూర్వ రాష్ట్ర ఉమ్మడి కార్యదర్శి ,మాజీ పొలిటి బ్యూరో సభ్యులు కొరటాల సత్యనారాయణ 18వ వర్ధంతిని చేశారు.ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ రైతు, వ్యవసాయ కార్మిక, చేనేత కార్మిక సంఘాల ఉద్యమ సారథి కొరటాల సత్యనారాయణ గుంటూరు జిల్లా అమృతలూరు మండలం ప్యాపర్రు గ్రామంలో 1923 సెప్టెంబర్ 24వ తేదీన జన్మించారన్నారు.విద్యార్థి దశలోనే వామపక్ష విద్యార్థి ఉద్యమాల్లో పనిచేస్తూ అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని తెలిపారు.అనంతరం సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ ఏడు దశాబ్దాల పాటు రాజకీయ జీవితంలో ప్రజా సమస్యల ఏజెండాగా నిరంతరం ప్రజల తలలో నాలుక మాదిరిగా ప్రజా సమస్యలు తీసుకొని పనిచేశాడని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాతో ఆయనకు అవినాభా అనుబంధం ఉందన్నారు.2006 జూలై ఒకటో తేదీన తీవ్ర అనారోగ్యంతో మరణించారని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఇందులో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, వరదగాలన్న, గోనెల రాములు ,దీప్లా నాయక్ ,తెలుగు సత్తయ్య, హనుమంతు, ఖాదరయ్య ,సురేష్ తదితరులు పాల్గొన్నారు

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో అబ్దుల్ ఖాదర్ కూతురు షాహిన్ బేగం వివాహనికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఆల్లె శ్రీనివాసులు, ఎఎంసి డైరెక్టర్ అల్లే తిరుపతయ్య, బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు రాచమల్ల యాదగిరి, అభిమన్యు యువసేన ఉపాధ్యక్షులు సున్నపు శ్రీనివాసులు, నజీమ్ బేగ్, జాబేర్, సలీం, ఖదీర్ గ్రామస్తులు, భారాస పార్టీ నాయకులు, యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం , జూరాల ,జలాశయంలో చేపల వేట నిషేధం

- ఉల్లంఘించిన వారికి వారిపై క్రిమినల్ కేసులు

నవతెలంగాణ -వనపర్తి రూరల్

శ్రీశైలం బ్యాక్ వాటర్ మరియు జూరాల జలాశయంలో చేపల వేట జులై 1 నుంచి ఆగస్టు 31 వరకు చేపల వేట నిషేధించడం జరిగిందని జిల్లా మత్స్యశాఖ అధికారి తెలిపారు ఈ సమయంలో చేపలు తమ సంతతిని పెంచుకునే నిమిత్తం ప్రత్యుత్పత్తి చేస్తాయని కాబట్టి చేపల వేట చేసే వివిధ గ్రామాల మత్స్యకారులు లైసెన్స్ దారులు శ్రీశైలం బ్యాక్ వాటర్ మరియు జూరాల జలాశయాలలో చేపల వేట చేయరాదని ఎవరైనా దీనిని ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఫీల్డ్ ఆఫీసర్ నారాయణకు ఘన సన్మానం

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలోని గ్రామీణ వికాస్ బ్యాంకు లో గత కొన్ని సంవత్సరాలుగా ఫీల్డ్ ఆఫీసర్గా సేవలందించిన నారాయణ గారు ఇప్పటినుంచి వేరే బ్యాంకుకు బదిలీ కావడంతో బ్యాంక్ మేనేజర్ గాయత్రి ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులు సోమవారం ఘనంగా సన్మానించారు.



నూతన చట్టాల అమలుపై అవగాహన

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో పోలీస్ స్టేషన్ నందు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు భారత నూతన చట్టాలు జులై 1 నుండి అమలు వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ మాట్లాడుతూ... ఇదివరకు ఉన్న శిక్షలు తక్కువగా ఉండేవని ,ప్రస్తుతం శిక్షలు ఎక్కువగా పెంచారన్నారు.మహిళలకు వేధించడం వాటి చట్టాలపై శిక్షలు కఠినంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

అదేవిధంగా ఇండియన్ ఫీనల్ కోడ్ 1860 లోని ది దానిని ప్రస్తుతం భారతీయ న్యాయ సహిత గా మార్చడం జరిగింది, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ 1973 లోనిది దానిని ప్రస్తుతం భారతీయ నాగరిక సురక్ష గా మార్పు చేయడం జరిగిందన్నారు. భారత సాక్షి చట్టం 1872 లోనిది ప్రస్తుతం భారతీయ సాక్షి అతివియం గా మార్చడం చేశామని పేర్కొన్నారు.కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ హెడ్ కానిస్టేబుల్ రోషన్న ,సురేందర్, క్రాంతి, ప్రభుత్వ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

2024 జులై నుండి వారం వారం సదరం క్యాంపులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

2024 సంవత్సరానికి గాను జూలై మాసం నుండి సదరం సర్టిఫికెట్లు కు అర్హులు గల దివ్యాంగులందరికీ రెన్యువల్, కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు దగ్గరలోని మీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకొని మీకు సూచించినటువంటి తేదీలలో వనపర్తి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి యందు డాక్టర్ల చేత వికలత నిర్ధారణ పరీక్షలు చేయించుకుని అర్హులైన వారు సదరం సర్టిఫికెట్లను పొందవచ్చునని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరెంటెంట్ తెలిపారు. సదరం వికలత్వ నిర్ధారణ పరీక్షలకు వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్ మీసేవ రషీదు,తీసుకొని రావాలని ఎముకలకు సంబంధించి నటువంటివారు ఎక్స్రే మెడికల్ రిపోర్టు తీసుకొని రావాలని తెలిపారు.చెవి వినికిడి కొరకు వచ్చువారు బీర రిపోర్టు తీసుకొని రావాలని పాత సదరం సర్టిఫికెట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని రావాలని ఆయన తెలిపారు .మిగతా వివరాల కొరకు మా ఫోన్ నెంబర్ 08545-299900 నెంబర్కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ- వనపర్తిరూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో నర్సింగ్ కాలేజీలో సైబర్ క్రైమ్ పై విద్యార్థినులకు జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశానుసారం షీ టీం భరోసా సెంటర్ వనపర్తి జిల్లా వారు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమం డీఎస్పీ డి.ఎస్.పి రత్నం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డిఎస్పి మాట్లాడుతూ సోమవారం నుండి నూతన చట్టాలు అమలులోకి వచ్చాయని వాటిని మనం పాటించాలని ఆయన గుర్తుకు చేశారు. షీ టీం ఏ విధంగా పనిచేస్తుందో షీ టీంను ఎలా సంప్రదించాలి యుటీజింగ్,హ్యూమన్ ట్రాఫిక్ కింగ్ ,ఉమెన్ హెల్ప్ డెస్కులు ఎమర్జెన్సీ రెస్పాన్స్,సపోర్ట్ సిస్టం ,బాల్యవివాహాలు బాల కార్మికులు సరిహద్దు కార్మికులు అనే వంటి వాటిపై అవగాహన కల్పించారు. వెంటనే మహిళ హెల్ప్ లైన్ నెంబర్ 1091 లేదా 181 ఫిర్యాదు చేయాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లేదా 112 ఫిర్యాదు చేయాలని, సైబర్ క్రైమ్ 1930 నెంబర్లకు ఫోన్ చేసిన, వాట్సాప్ ద్వారా ఫిర్యాదులను చేయవచ్చునని వారు తెలిపారు. అనుకోకుండా సైబర్ నేరగాల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే తక్షణమే 1930కు ఫోన్ చేసి పోగొట్టుకున్న విషయాన్ని ఫిర్యాదు చేయాలన్నారు. ఈ విధంగా చేయడం వల్ల పోగొట్టుకున్న డబ్బులు వెనక్కి వచ్చే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. స్మార్ట్ ఫోన్లు వాడే పిల్లల పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ హెచ్‌టియుఎస్ఐ అంజాత్ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ ఝాన్సీ, ఉపాధ్యాయులు, భరోసా సెంటర్ సిబ్బంది,పాల్గొన్నారు.

పరిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ జీతాలివ్వాలి

నవతెలంగాణ-పాన్‌గల్

పెండింగ్ లో ఉన్నపరిశుద్ధ్య కార్మికుల జీతం ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీఐటీయూ పాన్గల్ మండల కన్వీనర్ రాములు,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం బాల్యనాయక్ అన్నారు. పానగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో 28 గ్రామ పంచాయతీలుఉండగా118 మంది పరిశుద్ధకార్మికులు పని చేస్తున్నారు. 25గ్రామపంచాయతీలకు 8 నెలలు కొన్ని గ్రామ పంచాయతీలకు ఆరు నెలలు పెండింగ్లో జీతాలు ఉన్నాయని గుర్తు చేశారు. రెండు మూడు గ్రామ పంచాయతీలు మాత్రమే చెల్లిస్తున్నారు. గ్రామ పంచాయతీలో నిధులు లేక పోవడంతో పరిశుద్ధ కార్మికుల జీతాలు ఇవ్వలేక పోతున్నారు.పరిశుద్ధ కార్మికులు రోజు ఒకపూట తిండి కూడా తిని నేను పరిస్థితిలో జీవనాన్ని కొన సాగిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే పెండింగ్ ఉన్న జీతాలు వెంటనే చెల్లించి గ్రామపంచాయతీలకు ప్రభుత్వం రావలసిన నిధులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ నాయకులు మండల కన్వీనర్పరశురాం పాల్గొన్నారు

ఆయిల్ పామ్ తోటల పరిశీలన

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలం పెబ్బేరు మండలంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మునగమనదిన్నే గ్రామంలో నాటీనటువంటి ఆయిల్ ఫామ్ తోటలను వ్యవసాయ అధికారి చంద్రమౌళి సోమవారం సందర్శించారు. ఆయిల్ ఫామ్ తోటలో ప్రస్తుతం మంచి ఆదరణ లాభాలు వస్తున్నాయని రైతులకు చెప్పారు. ప్రస్తుతం ఈ ఆయిల్ పంటల తోట 3 సంవత్సరాలు అవుతుందన్నారు. అదేవిధంగా కలుపు యాజమాన్యం,ఆయిల్ ఫామ్ ఆబే లేషన్షన్ విధానం తప్పనిసరిగా చేయాలని వ్యవసాయ అధికారి చంద్రమౌళి రైతులకు చెప్పారు. కార్యక్రమంలో చంద్రమౌళి, ఏఈఓ నరేష్, గ్రామ రైతులు వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రకళ సంజన తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలో అందుబాటులోకి ఆయిల్ ఫామ్ మొక్కలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

మన ప్రభుత్వం 2024- 25 సంవత్సరానికి గాను మన జిల్లాలో 208 00ఎకరాల సాగు లక్ష్యాన్ని నిర్ణయించారు.జిల్లాలో ఆయిల్ ఫామ్ తోటల సాగుకు సరిపడా మొక్కలను ఫ్రీ యూనిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కడుకుంట్ల గ్రామము లో నిర్వహించబడుతున్న ఆయిల్ ఫామ్ నర్సరీలో పెంచబడి రైతులకు సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా ఉద్యాన పట్టి పరిశ్రమల శాఖ అధికారి కే సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా ఆయిల్ ఫామ్ క్లస్టర్ అధికారి ఉద్యాన అధికారిని సంప్రదించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం పతిష్టాత్మకంగా రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ తోటల సాగును ప్రోత్సహించాలని లక్ష్యంతో వనపర్తి జిల్లాలో 2020 -2021 సంవత్సరములు పైలెట్ ప్రాజెక్టులో భాగంగా 49 రైతులకు చెందిన 212-15 ఎకరాలలో సాగు చేసి 2022- 23 సంవత్సరంలో 878 రైతులకు చెందిన 3002 ఎకరాలు 2023 24 ఆర్థిక సంవత్సరంలో 548 రైతులకు చెందిన 1654 ఎకరాలు ఎకరాలు నాటడం జరిగిందన్నారు.ప్రతి 15 రోజులకొకసారి ప్రస్తుతం మార్కెట్ ధరకే రైతుల నుండి సేకరించి వాటిని భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అశ్వరావు పేటలో గల పామ్ ఆయిల్ నూనె తయారీ కర్మాగారానికి తరలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జరిగిందని ప్రస్తుతం ఉన్నటువంటి ఒక టన్ను ఆయిల్ ఫామ్ గెలల మార్కెట్ ధర 13438 గా ఉందని ఆయన తెలిపారు.సోమవారం అమరచింత, పెద్ద మందడి, శ్రీరంగాపూర్ వీపనగండ్ల, పెబ్బేర్ మండలాల పరిధిలోని 15 గురు రైతులకు చెందిన 102 ఎకరాల నుండి 24 టన్నుల 730 కిలోల గెలలను సేకరించారు.

సొంత నిధులతో కెనాల్ లో చెట్ల తొలగింపు, పూడికతీత పనులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్



పోలికపహాడ్ మెయిన్ కెనాల్ బుద్ధారం కుడి ఎడమ జనాలలో పూడిక తీత చెట్ల తొలగింపు కు సొంత నిధులతో మరమ్మతు చేయించడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకింగ్ మరమ్మత్తులు రోడ్డు డైవర్షన్ వద్ద పైపులైన్ల ఏర్పాటు కొనసాగుతున్నదని అన్నారు. అన్నదాతల శ్రేయస్సు పరమావధిగా భావిస్తూ వర్షాకాలం సీజన్ ను దృష్టిలో ఉంచుకొని పలికే పహాడ్ మెయిన్ కెనాల్ తో పాటు బుద్ధారం కుడి ఎడమ కాల్వల్లో భారీ ఎత్తున పేరుకుపోయిన మట్టి కంప చెట్లను తొలగించి పాడైపోయిన బ్యాంకింగ్‌ను బాగు చేస్తున్నారు. రోడ్ల డైవర్షన్ వద్ద పైప్ లైన్లను సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కెనాలను బాగు చేయడం ద్వారా వనపర్తి నియోజకవర్గం లోని గోపాల్పేట, వనపర్తి ,పెద్దమందడి, ఖిల్లా గణపురం ,మండల పరిధిలోని గ్రామాలకు సాగునీరు అందుతుందని వారు తెలిపారు. గత ప్రభుత్వం ముందు చూపులేని బాధ్యత రహిత పనుల వలన రిజర్వాయర్లలో నీరు వృధా అవ్వడంతో అన్నదాతల పంటలకు సరిగా నీరు అందక ఇబ్బందులు పడ్డారని అలాంటి పరిస్థితులు భవిష్యత్తులో తలెత్తకుండా ఉండేందుకు ముందుచూపుగా మరమ్మత్తు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో కేవలం 40 రోజుల్లో బుద్ధారం కెనాల్ పనులను పూర్తిచేసి కృష్ణ జలాలను అన్నదాతలకు అందించడం జరిగిందని వారు తెలిపారు.

ప్రజావాణికి 12 ఫిర్యాదులు

నవతెలంగాణ వనపర్తి రూరల్

జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించినటువంటి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 12 ఫిర్యాదులు అందాయని ఎస్పీ తెలిపారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతుందని ఆమె తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వద్దు

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ- వనపర్తి రూరల్



ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని సత్వరమే పరిష్కరించి ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం నగేష్ తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గత వారంలో వచ్చినటువంటి 107 ఫిర్యాదులలో పరిష్కారం కానీ ఫిర్యాదులపై శాఖల వారీగా వివరణ అడిగారు వచ్చిన ఫిర్యాదులకు రెండు రోజుల్లో పరిష్కరించి ఆన్లైన్ లో నమోదు చేయాలని పరిష్కారం కానీ వాటికి ఉన్నతాధికారులకు లేదా సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వాలని ఆయన ఆదేశించారు.ప్రజావాణిలో మొత్తం 74 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు.వర్షాకాలం ప్రారంభం అయినందున జిల్లాలో డయేరియా, డెంగ్యూ ,మలేరియా, వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా లైన్ డిపార్ట్మెంట్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు మున్సిపాలిటీ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, సంక్షేమ శాఖ విద్య, వైద్య శాఖ లు తమ బాధ్యతలను పకడ్బందీగా నిర్వహిస్తే జిల్లాలో అంటు వ్యాధులు రాకుండా చేసుకోవచ్చునని ఆయన అన్నారు. మున్సిపాలిటీ వారు పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలని పరిసరాల పరిశుభ్రత పకడ్బందీగా, చెత్త సేకరణ డ్రెయిన్ లు క్రమం తప్పకుండా శుభ్రం చేయించడం, నీటి నిలువ ఉండకుండా అవగాహన కల్పించడం జరగాలని ఆయన అన్నారు.ప్రతి నెల 1,11 ,21 తేదీలలో మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరచడం, క్లోరినేషన్ చేయడం ఎక్కడ నీటి కలుషితం కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు హాస్టళ్లల్లో పిల్లలకు అనారోగ్యం వస్తే తక్షణ ఉపశమనానికి అవసరమైన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి ముందుగానే సరఫరా చేయాలని వైద్య అధికారిని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్ ,మున్సిపల్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు విద్యాసంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పారిశ్రామిక రంగం అభివృద్ధికి అనుమతులు మంజూరు చేయాలి

జిల్లాలో పారిశ్రామిక రంగం అభివృద్ధికి ఔత్సాహికులను ప్రోత్సహించి వారికి సత్వరమే అనుమతులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు సోమవారం నాడు కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల అభివృద్ధి శాఖ అధికారి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని ఆయన నిర్వహించారు ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పరచి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచెందుకు చర్యలు తీసుకోవాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు ఆయన ఆదేశించారు. సమావేశంలో ఇదివరకే బ్యాంకు రుణాలు పొంది వివిధ యూనిట్లు నెలకొల్పిన 13 మంది ఎస్సీలకు 3811386, ఎస్టీలు 53 మందికి గాను 193,97,704, ఒక దివ్యాంగుడికి 34 6 500 రూపాయల సబ్సిడీని కమిటీ ద్వారా ఆమోదం తెలిపిందని తెలిపారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం నగేష్ జిల్లా పరిశ్రమల అభివృద్ధి అధికారి యాదగిరి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, విద్యుత్ శాఖ, టౌన్ ప్లానింగ్ శాఖ, అధికారులు తదితరులు పాల్గొన్నారు

లేఅవుట్ ప్లాట్ల అనుమతి విషయంలో ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించాలి

లేఅవుట్ ప్లాట్ల అనుమతి విషయంలో ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో లేఅవుట్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ముందుకు వచ్చిన లేఅవుట్లపై చర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేఅవుట్ అనుమతి కొరకు వచ్చిన దరఖాస్తులను గరిష్టంగా 21 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందని కమిటీలో ఉన్న మున్సిపల్ శాఖతోపాటు రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్ ఇరిగేషన్ ,టౌన్ ప్లానింగ్ శాఖలు క్షేత్రస్థాయిలో సైట్లు పరిశీలించి నిబంధనలకు లోబడి ఉన్నట్లయితే ఆన్లైన్ ద్వారా ఆమోదాన్ని తెలపాల్సి ఉంటుందని ఆయన అన్నారు. అప్రోచ్ రోడ్డు 60 ఫీట్లు ఉండాలని,రోడ్డు పది శాతం ఖాళీ స్థలం ప్రభుత్వం పేరున గిఫ్ట్ డీడ్ చేసి సంబంధించిన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. .ముందుకు నాలుగు లేఔట్ల దరఖాస్తులు పరిశీలనకు రాగా సరైన దస్త్రాలు లేని కారణంగా తదుపరి సమావేశం లో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం నగేష్ పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, ఆర్ అండ్ బి కార్యనిర్వాక ఇంజనీర్ దేశ్య నాయక్, ఇరిగేషన్ అధికారి, లేఔట్ డెవలపర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను దారాదత్తం చేస్తున్న బీజేపీ

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ
- నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారంలో కేంద్రం మౌనం

నవతెలంగాణ- అమరచింత



బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్పొరేట్ సంస్థలకు దాద దత్తం చేస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ఆరోపించారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని మత్స్య కార్మిక భవనంలో సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు దేశాన్ని తాకట్టు పెడుతూ ప్రజలను నట్టేట ముంచుతున్నారని దుయ్య బట్టారు. మెడికల్ ఎంట్రన్స్ నీట్ పరీక్ష పేపర్ లీక్‌లో కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం విచారించదగ్గ విషయమని అన్నారు. నిరుపేద విద్యార్థులు మెడికల్ ఎంట్రెన్స్ నీట్ పరీక్ష లీకేజీ కావడం ద్వారా విద్యార్థుల కల లు నిర్వీర్యం అయ్యావని జాన్ వెస్లీ ఆందోళన చెందారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమంలో నీట్ పరీక్ష లీకేజీ విషయంలో మాట్లాడక పోవడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రానికి బంగారు గనిగా ఉన్న సింగరేణి బొగ్గు గాని ప్రైవేటీకరించడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు.సింగరేణి బొగ్గు గని వేలంపాటలను ఆపివేసి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం లబ్ధి పొందేందుకే ఆగమేఘాల తో అయోధ్యలో రామాలయ నిర్మాణంలో నాణ్యత లేకుండా నిర్మించడం ద్వారా లీకేజీ అవుతున్నావని ఆయన ఆందోళన చెందారు.చిన్నపాటి వర్షాలకే రామాలయ దేవాలయంలోనికి వర్షపు నీళ్ల ప్రవేశించాయని విచారం వ్యక్తం చేశారు ఢిల్లీలోని ఎయిర్‌పోర్టు సైతం వర్షానికి కూలిపోయిందన్నారు. నాసిరకంతో నిర్మాణాలను చేపట్టి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కార్యదర్శి జబ్బార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్న వారందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన ద్వారా ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న ప్రభుత్వము ఆ ఉద్యోగ ఖాళీల నన్నిటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.రైతులకు రైతు భరోసా ద్వారా బడ్జెట్లు కేటాయించాలని కోరారు. రైతులకు రుణమాఫీని తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రేషన్ కార్డు లేని నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బి. వెంకటేష్, ఆర్ఎన్ రమేష్, ఎస్ అజయ్, ఎస్. రాజు,మండల నాయకులు శ్యాంసుందర్, బుచ్చన్న, అనంతమ్మ, విష్ణు, వెంకటేష్, అనంతమ్మ, రవి, రాఘవ, చంటి తదితరులు పాల్గొన్నారు.



ఏఎస్ఐ,హెడ్ కానిస్టేబుల్‌కు ఎస్పీ అభినంధనలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో బాధ్యతలు నిర్వహిస్తూ పదోన్నతి పొందిన వారిని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి అభినందించారు. హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులు ఏఎస్ఐగా కానిస్టేబుల్ గా పనిచేస్తున్న పంరందాములు, మహేష్ ఆవులయ్య హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొత్తగా పదోన్నతి పొందిన అధికారులు తప్పనిసరిగా కుటుంబ విలువలను కాపాడు కోవాలన్నారు. ముఖ్యమైన కేసులను ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్ స్వీకరించడానికి ఇప్పుడు అర్హత కలిగి ఉన్నారని తెలుసుకోవాలని తెలిపారు. దీనికోసం అంకితభావం చిత్తశుద్ధితో పనిచేయాలని ఆమె కోరారు.

4న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు మండల సర్వసభ్య సమావేశం ఏ నెల నాలుగున మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి సుజాత ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కావున సమావేశానికి అధ్యక్షులుగా మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు.వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరు కావాలని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా సంబంధిత ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆర్థిక లావాదేవీలపై సమాచారం ఇవ్వాలి : ఏపీయం

నవతెలంగాణ - ఆత్మకూరు

గ్రామ మహిళా సంఘం లో జరిగే ఆర్థిక లావాదేవీలు మహిళా సంఘ ప్రతినిధులకు తప్పకుండ సమాచారం ఇవ్వాలని ఆత్మకూరు ఏపీయం వెంకట్ అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలపరిధిలోని జూరాల గ్రామంలో జరిగిన సర్వ సభ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మహిళలనుద్దేశించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ద్వార వడ్డీ లేని రుణాలను తీసుకొని సకాలంలో తిరిగి చెల్లించి, తోటి మహిళలకు లోన్స్ తీసుకునే అవకాశం కల్పించాలన్నారు. గ్రామ సంఘానికి వచ్చే ప్రతి రూపాయి గురించి ప్రతి సభ్యురాలికి తెలపాలన్నారు. ఈ సమావేశంలో మహేశ్వరమ్మా, సిసి అన్వర్ పాష, కురుమూర్తి, స్వయం సహాయక సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



జూలై 10న ధర్నాను విజయవంతం చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ వనపర్తి రూరల్



జూలై 10న సిఐటియు అనుబంధ సంఘాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం ఆఫీస్ బేరర్స్ సమావేశం ఎం రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ జూలై 10న దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని కార్మికుల కోరికల దినాన్ని నిర్వహిస్తున్నామన్నారు.కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జూలై 10న సిఐటియు అనుబంధ సంఘాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్మికుల అందరికీ కనీస వేతనం 26వేలుగా నిర్ణయించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని 73 షెడ్యూల్ పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని తెలిపారు.ఆశ వర్కర్లకు పరీక్షలు రద్దు చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని అంగన్వాడి, ఆశ మధ్యాహ్న భోజనం ఐకెపి,వీవోఏల వైద్య, ఆరోగ్య రంగాలతో పాటు వివిధ స్కీముల్లో పనిచేస్తున్న వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలు అమలు చేయాలని కోరారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని గ్రామపంచాయతీలో రద్దుచేయాలన్నారు.ఈ ధర్నా కార్యక్రమానికి అందరూ స్వచ్ఛందంగా రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ,బుచ్చమ్మ జిల్లా సహాయ కార్యదర్శి గంధం ,మదన్ తదితరులు ఉన్నారు.

నిబంధనలు పాటించని స్కూల్ బస్సులను సీజ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ- వనపర్తి రూరల్



నిబంధనలు పాటించని స్కూల్ బస్సులను సీజ్ చేయాలని సోమవారం నాడు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా రవాణా శాఖ అధికారి మానస కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం ఆది మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ ల డ్రైవర్లు మద్యం సేవించి విద్యార్థుల ప్రాణాలను బలి గొంటున్నారని తక్షణమే రవాణా శాఖ అధికారులు స్పందించాలని వారు కోరారు,విద్యార్థుల ను తరలించే బస్సుల సామర్థ్యం పక్కాగా ఉండేలా చూడాలని ఫిట్నెస్ లేకుండా బస్సులు నడిపితే చర్యలు తీసుకోవాలన్నారు. ఫిట్నెస్ లేని బస్సులను వెంటనే సీజ్ చేయడంతో పాటు విద్యాసంస్థల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలన్నారు. ప్రైవేట్ స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లకు అనుభవం ఆరోగ్యంగా ఉండే వారిని తీసుకోవాలని ,విద్యార్థుల భద్రత రక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రవేట్ విద్యాసంస్థలు స్కూల్ బస్సులను ఫిట్నెస్ గా ఉండే బస్సులను నడపాలని వారన్నారు, ఈ స్కూల్ బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్ తో పాటు ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్, ఫైర్ సర్టిఫికెట్, ఫస్ట్ ఎయిడ్ లను పరిశీలించాలని వారన్నారు. సీట్లకు మించి విద్యార్థులు ఎక్కువగా ఉండకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి ప్రైవేట్ బస్సులపై రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని కొరారు. ఈ కార్య క్రమంలో ఆర్టీవో కు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి ,జిల్లా కమిటీ సభ్యులు భరత్, సాయి, మహేష్, తదితరులు ఉన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్, వనపర్తి
I.A.NO. 98/21 in O.S.No.103/2017
Between :
గాండ్ల నవీన్‌కుమార్ మరియు ఇతరులు ....పిటీషనర్
and
గాండ్ల మల్లయ్య మరియు ఇతరులు ....ప్రతివాది
To
Vemula Venkatesh S/o. V.Narasimha, Age:45, Agricultural, Ghanapur Vill & Mdl, Wanaparthy District
ఇందుమూలముగా పై కోర్టు వారు అనుమతి ప్రకారము ఈ ప్రకటన వివరములు ఏమనగా పై తెలిపిన గాండ్ల నవీన్‌కుమార్ మరియు ఇతరులు నీపై కోర్టులో భాగపరిష్కారం కోసం కేసు వేసినారు. అట్టి కేసులో పలుమార్లు నీకు కోర్టు ద్వారా మరియు పోస్టాఫీస్ ద్వారా దావా నోటీసు మరియు IA 98/21 లో నోటీసులు పంపడం జరిగినది. కానీ మీరు ఉద్దేశ్య పూర్వకముగా మీరు సదరు నోటీసులను తీసుకోవడము లేదు. కావున సదరు కోర్టు వారు అనుమతితో ఈ ప్రకటన ద్వారా మీరు మీకు తెలియజేయడము ఏమనగా పై తెలిపిన కేసు తేది 08-07-2024 నాడు కలదు. కావున మీరు గాని మీ అనుమతి పొందిన వకీలు గాని పై కోర్టులో ఉ॥గం॥10-30 ని॥లకు హాజరై మీ యొక్క జవాబు సమర్పించగలరు. లేని యెడల సదరు కోర్టు వారు మీకు వ్యతిరేకముగా పై కేసులో తీర్పు ఇవ్వనైనది.
//కోర్టు ఉత్తర్వు మేరకు ఈ నోటీసు ఇవ్వనైనది//
ఇట్లు :
జి.బాల్‌రెడ్డి,
డి.వెంకటేష్,
బి.కొండారెడ్డి
అడ్వకేట్స్, వనపర్తి

SUMMONS FOR APEARANCE OF THE RESPONDENTS IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE AT WANAPARTHY
I.A.NO. 276 OF 2022 in OS.NO. 52 OF 2009
Between:-
V. Kailasnath Reddy & others ....Petitioners/decree holders
AND
Smt. Sudarshanamma & others .....Defendants
To
35. Paramaiahgari Krushna Reddy S/o. P. Laxma Reddy, Major native of Pebbair Village, Presently r/o. Mahabubnagar town.
42. Paramaiahgari Shekar Reddy S/o. P. Ramakrishna Reddy, Major, r/o. Pebbair Village and mandal, Wanaparthy dist.
Take notice that the said Petitioners/ decree holders V. Kailasnath Reddy & others filed application for adding you no.35 and 42 as defendants and your property and Several times notices sent to you to the above address were not served. As such the court ordered to serve the notices through paper. Hence you are hereby summoned to appear in the above court in person or by pleader duly instructed and able to answer all material questions relating the claim or who shall be appointed, able to answer the questions on 18-07-2024 at 10-30 AM. In default the case will be heard and determined in your absence.
//BY ORDER OF THE COURT//
B. GOPAL REDDI,
Advocate
Vallabhnagar,
Wanaparthy Town & Dist . 509103, T.S.
Cell : 9490007106, 8074059219

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
మంగళవారం | జూలై 2, 2024 | www.navatelangana.com

బొగ్గు గనుల వేలం నిలిపివేయాలి

• సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు అబ్బాస్



సమావేశంలో మాట్లాడుతున్న అబ్బాస్

నవతెలంగాణ- కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు గనుల వేలాన్ని వెంటనే విరమించుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎండీ.అబ్బాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యుడు ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి గ్రామ సమీపంలో ఉన్న బొగ్గు గనులను వేలం వేసి కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. ఈ బొగ్గు గనులను సింగరేణి సంస్థలకు అప్పగిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో ఆదాయం వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ప్రయత్నాలను విరమించుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సింగరేణి సంస్థల్లో 40,000 మంది పర్మినెంట్ ఉద్యోగులు, 29,000 మంది కాంట్రాక్టు కార్మికుల పని చేస్తున్నారని వారికి ఉపాధి కల్పించేందుకు ఇలాంటి బొగ్గు గనులను సింగరేణికి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నష్టాల్లోకి నెట్టి ప్రైవేట్ రంగ సంస్థలను ప్రోత్సహించడం వల్ల ఎంతోమంది కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు, జిల్లా నాయకులు చింత ఆంజనేయులు, దేశ్యా నాయక్, బాల్‌రెడ్డి, ఏపీ మల్లయ్య, నిర్మల, నరసింహా, మల్లేష్, అశోక్, శివ వర్మ, దశరథం, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి

• డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వర్ధం సైదులు



నవతెలంగాణ- అచ్చంపేట

అచ్చంపేట నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డీవైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు వర్ధం సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం అచ్చంపేట నియోజకవర్గంలో డీవైఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తీసుకొని పరిష్కార మార్గాలు చూపాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 2 , గ్రూప్ 3 పోస్టులు పెంచాలని, ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా ఉన్నత చదువులు చదివిన యువత ఉపాధి కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వారికి శాశ్వత ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మహేష్, కమిటీ సభ్యులు లక్ష్మణ్, సంతోష్, రాములు , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

• ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్



నవతెలంగాణ- కందనూలు

ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని హాస్టల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తారా సింగ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 20 రోజులు గడిచినా హాస్టల్స్‌లో నోటుబుక్స్ ఇవ్వక పోవడంతో విద్యార్థులు డబ్బులు పెట్టి కొంటున్నారన్నారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు దాటిన ఇప్పటికీ విద్యారంగానికి విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం, ముఖ్యమంత్రి పర్యవేక్షణలో విద్యాశాఖ ఉండడం వలన పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. గత ప్రభుత్వ పాలనలో విద్యారంగం విధ్వంసానికి గురైందని ఆ అనుభవాల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని విద్యారంగ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు . ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమించడం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంశీ, అభినయ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు కానున్న స్కిల్ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని వెల్దండ మండల నాయకులు, ప్రజలు సోమవారం తాసిల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్న స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకు వెల్దండ మండల కేంద్ర సమీపంలో దాదాపు 100కు పైగా ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని యూనివర్సిటీ ఏర్పాటుకు అన్ని విధాలుగా అనుకూలమైన స్థలం ఉందని స్థానిక నాయకుల సహకారం 100% లభిస్తుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఎల్లండ మండల కేంద్రంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే కల్వకుర్తికి అతి సమీపంలో యూనివర్సిటీ ఉంటుందని , వీణ ప్రాంతా యువకులకు ఉపాధి అవకాశాలు మెరుగవితవని అని ఈ వినతిలో పేర్కొన్నారు. మండల నాయకులు శేఖర్ రెడ్డి, బాలస్వామి , సింగిల్ విండో చైర్మన్ రాజేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి , శ్రీశైలం , జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలను సీజ్ చేయాలి

నవతెలంగాణ- బిజినేపల్లి

నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలను సీజ్ చేయాలని బహుజన విద్యార్థి సమాఖ్య(బీఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. బీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం బిజినేపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మాస్టర్ మైండ్ స్కూల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశా లలో సీఎం ఆదేశాలకు విరుద్ధంగా పుస్తకాలు విక్రయిస్తున్నట్లు గుర్తించి మండల విద్యాశాఖాధికారికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. అలాగే పాఠశాలను షాపులపై 2వ అంతస్తులో ఎలా నిర్వహిస్తారని నిర్వాహకులను నిలదీశారు. ఈ సందర్భంగారామకృష్ణ మాట్లాడుతూ స్కూల్ తనిఖీ సమయంలో విద్యార్థి నాయకులు, ఓ పత్రికా విలేఖరితో పాఠశాల ఇంచార్జ్ దురుసుగా ప్రవర్తించాడన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని మాస్టర్ మైండ్ స్కూల్‌ను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంఈవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. స్కూల్ సీజ్ చేయకపోతే, భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, ఉపాధ్యక్షుడు పరుశరాం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సీపీఐ(ఎం) నాయకుల పరామర్శ



నివాళులర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

గిరిజన సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు సభావట్ అశోక్ నాయక్ తల్లి సభావాట్ మెత్తి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు , కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు సోమవారం కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామానికి చేరుకొని అశోక్ తల్లి భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుం బాన్ని ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట సీపీఐ(ఎం) కొల్లాపూర్ మండల కార్యదర్శి బి.శివవర్మ, పెద్దకొత్తపల్లి మండల కార్యదర్శి ఎం దశరథం, మండల కమిటీ సభ్యులు ఎండి సలీం, బీ. బాలపీరు, ఎస్.కిరణ్ కుమార్, జల్లాపురం సురేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్, కెవిఐ కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం హనుమంత్, బత్తిని రాజు, సంజీవ్, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి ఎన్. బాలునాయక్, బంకల సతీష్ తదితరులు ఉన్నారు.

గ్రామ, మండల వ్యవస్థ పటిష్టతకు కృషి

• గత ప్రభుత్వంలో వ్యవస్థల నిర్వీర్యం
• నిధులు,అధికారాలు లేకుండానే ముగుస్తున్న సభ్యుల పదవీకాలం
• రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ- కందనూలు

ప్రజాస్వామ్యంలో గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్ వ్యవస్థలకు నిధులు ఇచ్చి బలో పేతం చేస్తేనే వాటికి సార్థకత ఉంటుందని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని డీకేఆర్ ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వ సభ సభ్యుల వీడ్కోలు సమావేశానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల్లో జిల్లా పరిషత్తుకు నిధులు లేకుం డానే కొనసాగిందని, ప్రజలకు సేవ చేయాలన్న తపనతో ఉన్నా నిధులు, అధికారాలు లేకుండానే సభ్యుల పదవీకాలం ముగుస్తున్నదని ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలతో ఎన్నుకున్న వ్యవస్థలు కీలకంగా పని చేయాలంటే అందుకు తగ్గట్లు అధికారాలు, నిధులు ఉండాలన్నారు. కేరళ రాష్ట్రంలో గ్రామ పంచా యతీ వ్యవస్థ ఎంతో పటిష్టంగా కొనసాగుతుందన్నారు. గ్రామంలో ఎవరికైనా ఇల్లు లేకుంటే గ్రామపంచాయతీ ద్వారా ఇల్లు నిర్మించి నెలసరి ఈఎంఐలను గ్రామపంచాయతీ చెల్లిస్తుందని తెలిపారు. కాగ్రెస్ ప్రభుత్వం పారదర్శక, అవినీతి రహిత పాలన అందించేందుకు కాంగ్రెం ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి చెప్పారు. ప్రజా పత్రినిధులు ప్రజల మధ్య ఉంటూ వారికి సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలన్నారు.

అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు అత్యంత గౌరవ మర్యాదలుంటాయన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు నిధులు ఇచ్చే విధంగా చూస్తామని, నల్లమల్లను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణా ళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఇందులో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉండేలా చూస్తామని చెప్పారు.

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ఎంపీటీసీలు జెడ్పీటీసీలకు సముచిత స్థానం, గౌరవ మర్యాదలు ఉండేలా కృషి చేస్తామని తెలిపారు.

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు గౌరవ మర్యాదలు నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే జెడ్పీ చైర్పర్సన్‌గా సేవ చేసే భాగ్యాన్ని ఇచ్చిన ఊరుకొండ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెపారు. పాలన సజావుగా అందించేందుకు సహకరించిన జెడ్పీటీసీలకు ధన్యవాదాలు తెలిపారు. జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసిందని ప్రజా ప్రభుత్వంలో అలాంటి తప్పు జరగకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా జెడ్పీటిసి సభ్యులు తమ పదవీకాలంలోనే నూతన జెడ్పీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయాలని, జెడ్పిటిసి, ఎంపీటీసీలకు ప్రత్యేక ఛాంబర్లు ఏర్పాటు చేయాలని మంత్రి, ఎమ్మెల్యేలను కోరారు. అనంతరం మంత్రి జెడ్పీ సభ్యులు, ఎంపీపీ, ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో గోపాల్ నాయక్, జిల్లాలోని వివిధ మండలాల జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

నేడు మంత్రి జూపల్లి రాక

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం పెద్దకొత్తపల్లి మండలానికి రానున్నట్లు ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన సొంత ఖర్చులతో మండ లంలోని గ్రామపంచాయతీ కార్మికులకు దుస్తులు, వికలాంగులకు మూడు చక్రాల వాహనాలను పంపిణీ చేస్తున్నానన్నారు. ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించనున్న పంపిణీ కార్య క్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, చైర్మన్లు, మండల తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు మండల సమావేశం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిషత్ మీటింగ్ హాల్లో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడివో నాగేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణా రావు హాజరవుతాంన్నారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు పూర్తి సమా చారంతో హాజరు కావాలని పేర్కొన్నారు.

నూతన రవాణా చట్టాలను రద్దు చేయాలి

• ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పొదిలి రామయ్య



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కందనూలు

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన భారత న్యాయ సంహిత 2023 లోని హిట్ అండ్ సెక్షన్ 106లో అమలు చేయకూడదని ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పొదిలి రామయ్య డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన భారత న్యాయ సంహిత చట్టాలతో పాటు రాష్ట్రంలో 106 బి.ఎన్.ఎస్ లోని సబ్ సెక్షన్ 2 మినహా కొత్తగా అమల్లోకి వచ్చిన చట్టాలను నిరసిస్తూ సోమవారం ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్, సీఐ టీయూ ఆధ్వర్యంలో ట్రాన్స్ పోర్ట్ కార్మికులు నాగం కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం ఆటో అడ్డ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం సెక్షన్ 106 - బి ఎన్ ఎస్ లోని సబ్ సెక్షన్ 2 మినహా కొత్తగా అమల్లోకి వచ్చిన చట్టపరమైన చట్టాలను న్యాయ సంహిత భారతీయ నాగరికత సురక్ష సంహిత 01 జులై 2024 నుండి అమలు కాబోతున్న చట్టాలను అమలు చేయోదన్నారు. ప్రమాదాలకు డ్రైవర్లను బాధ్యులను చేయకూడదని, కారణాలను పరిశీలించిన తర్వాత కేసులు బుక్ చేయాలన్నారు. అలా కాకుండా కేవలం ఈ చట్టం ఆధారంగా డ్రైవర్లకు ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించే విధంగా చట్టం ఉందన్నారు. వెంటనే ఈచట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఉన్న రాజ్య ద్రోహం చట్టాన్ని మార్చి దేశ ద్రోహంగా మార్చడం, పోలీస్ స్టేషన్‌కు సంబంధం లేకుండా ఆన్లైన్ ద్వారా జీరో ఎఫ్ఐఆర్ చేయాలని చట్టం చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. కోర్టు అనుమతి లేకుండా లైంగిక దాడి గురించి ప్రచురిస్తే పత్రికా విలేకరులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష జరిమానా ఉంటుందని చెప్పడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్ స్కీం వల్ల నష్టపోయిన ఆటో డ్రైవర్లను వెంటనే ఆదుకోవాలన్నారు. ఆటో కార్మికులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన నిబంధనల ఆధారంగా రూ.12 వేలు అమలు చేయాలని, రాష్ట్రంలోని డ్రైవర్ల అందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కేరళ రాష్ట్రంలో అమలు చేస్తున్న సహారియ యాప్ తెలంగాణలో అమలు చేయాలని, కార్మికు లకు జీవనో పాధి చూయించాలి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి, ఆనంద్, ఉపేందర్, మల్లేష్ , కృష్ణా, వెంకటేష్, బాలస్వామి, శివ, మహేష్, ట్రాన్స్ పోర్టు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ , కరీంనగర్ పట్టణ లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎంకే, ఆరీఫ్ మొయినుద్దీన్, అమీర్, జావీద్, అంగడి వెంకటేశ్ ,కోడూరి రాజేష్, కనకయ్య ,మల్లేశం, చెలికాని సంపత్, నార్ల రమేష్, మహేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు,

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

• జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

నవ తెలంగాణ- కందనూలు

ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశం హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల నుం డి వచ్చిన ప్రజలు 78 పిర్యాదులు అందజేశారన్నారు. అందులో ధరణికి సంబంధించిన భూ, ఇతర సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి రూ.4 లక్షల పరిహారం

నాగర్‌కర్నూల్ మండలం వనపట్లలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి మట్టి ఇంటి పైకప్పు కూలి మృతి చెందిన వారి కుటుంబానికిప్రభుత్వ పరంగా మృతులకు రూ.4 లక్షలు అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందగా నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుటుంబ యజమాని భాస్కర్‌ను సోమవారం కలెక్టర్ పరామర్శించి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ ఆస్పత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూప రింటెండెంట్ , ఆర్డీవో ఉన్నారు.

కుటుంబసభ్యులతో ఆనందంగా గడపాలి :ఎస్పీ



పదవీ విరమణ పొందిన సిబ్బందిన సన్మానిస్తున్న ఎస్పీ

నవతెలంగాణ- నాగర్‌కర్నూల్ రూరల్

35 సంవత్సరాలుగా విధులు నిర్వహించినట్లే మిగతా జీవితాన్ని కుటుంబసభ్యులతోఆనందంగా ఉల్లాసంగా గడపాలని నాగర్‌కర్నూ ల్ ఎస్పీ సిబ్బందికి సూచించారు. బిజినపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఖాజా మొయినుద్దీన్, డిసిఆర్‌బిలో విధులు నిర్వహిస్తున్న అస్లాం ఖాన్, ఈగలపెంట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సద్దె బాలరాజు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా సోమవారం వారిని ఎస్పీ, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి గవర్నమెంట్ ఉద్యోగికి రిటైర్మెంట్ తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్, డీఎస్పీ సత్యనారాయణ, ఏవో కృష్ణయ్య, ఎస్పీసిసి బాలరాజు, నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ వెల్ఫేర్ అధ్యక్షుడు, ఏఎస్ఐ గుణవర్ధన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రోత్సాహం అందించడం అభినందనీయం

• ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ- వెల్దండ

గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థుల చదువులకు ప్రోత్సాహం అందించడం అభినందనీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొట్ర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామ నాయకుడు పోను గోటి రవీందర్‌రావు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి , జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ తో కలసి విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ పుట్టిన రోజు వేడుకలును విద్యార్థులతో కలిసి చేసుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం రవీందర్ రావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్, నాయకులు భూపతిరెడ్డి, సంజీవ్ యాదవ్ , జంగయ్య యాదవ్, పర్వత్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, శేఖర్ శంకర్ నాయక్, రాజు, రామస్వామి, రవియాదవ్, కృష్ణ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

వైద్యులకు ఘన సన్మానం



నవతెలంగాణ- నాగర్‌కర్నూల్ రూరల్

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఏఐటయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఆర్. రఘు, ఆర్ఎంఓ దశరథం, వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ మాటాడుతూ నవ మాసాలు మోసి అమ్మ జన్మనిస్తే, చావు లోతుల్లోకి వెళ్లిన రోగులకు వైద్యులు చికిత్స అందించి పునర్జన్మ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ అండ్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు, అజ్మీర, వీరమ్మ, నాగమణి, జ్యోతి, శిరీష, కపిలవాయి గోపిచారి తదితరులు పాల్గొన్నారు.

పోక్సో చట్టం, బాల్యవివాహాలపై అవగాహన

నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మహిళా, శిశు, దివ్యాంగులు, మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ నాగర్ కర్నూల్ జిల్లా వారి ఆధ్వర్యంలో సోమవారం పోక్సో చట్టం, బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. అనసూయ ముఖ్యఅతిథిగా హాజరు కాగా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బి.మల్లేష్ మాటాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. జిల్లాలో ఇంకా కొన్ని గ్రామాలలో బాల్యవివాహాలు జరుగుతున్నాయని వాటి నిరోధకానికి యువతి యువకులు ఇంటర్మీడియట్ స్థాయిలోనే అవగాహన చేసుకుని జీవితాన్ని సుఖమయం చేసుకోవాలని సూచించారు. అనంతరం మైనర్లు లైంగిక వేధింపులు, హింసకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బగవేణి నర్సింహులు, రవిప్రకాష్, హరిత, తస్కీన్, హిప్సా , శిరీష, వెంకట్ రెడ్డి, సత్యం, ఖుర్షీద్ బేగం, రాజయ్య, గఫూర్ సిద్ధిఖీ, ఆంజనేయులు, చంద్రశేఖర్, కిరణ్, రాణి, పరమేశ్వరి, ప్రసన్న లక్ష్మి, విష్ణు, లైబ్రేరియన్ కే.రవీందర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జూలూరి ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య , రికార్డ్ అసిస్టెంట్ మంజుల, బాలేశ్వరమ్మ, నరసయ్య పాల్గొన్నారు.

రైతు భరోసా పథకంపై రైతులకు అవగాహన

నవతెలంగాణ -కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సోమవారం రైతు బరోసా పథకంపై రైతులకు సంఘ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి పాల్గొని రైతు భరోసా పథకంపై అవగాహన కల్పించారు. అనంతరం రైతుల అభి.ప్రాయాలు సూచనలు తీసుకొని తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రఘునాథ్‌రావ్ , అసిస్టెంట్ రిజిస్ట్రార్లు రవికుమార్, ఇందిరమ్మ వ్యవసాయ శాఖ అధికారి నర్మద, సంఘ డైరెక్టర్లు ఆవంచ రాజు , డి. రాజవర్ధన్ రెడ్డి , ఎస్. అనంతయ్య , గోపాల్ రెడ్డి, ఎరుకలి రాములు , రొయ్య బాల మశయ్య , బి. తిరుపతయ్య , వి. నాగిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో..

నవతెలంగాణ- పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండల కేంద్రంలో సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రైతు భరోసాపై రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎన్ని ఎకరాలకు రైతు భరోసా అందిస్తే బాగుంటుందని, కౌలు రైతులకు కూడా న్యాయం జరగాలని, ఎవరికి నష్టం వాటిల్లకుండా సమన్వయంగా రైతుల యొక్క సూచనలను సలహాలు వారు అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రమేష్, సహాయ సంచాలకులు అడ్డ రవికుమార్, సింగిల్ విండో చైర్మన్ పాల్గొన్నారు.

ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండొద్దు

నవతెలంగాణ -నాగర్ కర్నూల్ రూరల్

ఇండ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా వార్డ్ ఆఫీసర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ సురేష్ బాబు వార్డ్ ఆఫీసర్లకు సూచించారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్లతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నీరు నిల్వ ఉండే ఎయిర్ కూలర్లు, డ్రమ్ములు, నీటి తొట్లు, టైర్లు, పూల కుండీలు మొదలగు వాటిని ప్రతి శుక్రవారం ఒకసారి ఖాళీ చేసి, వాటిని పొడిగా ఉంచేలా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా తాగి పారవేసిన కొబ్బరి బొండాలను ముక్కలుగా చేసి, పాత టైర్లు, డబ్బాలు, పాత్రలు ఇంటి పరిసరాల్లోకి వచ్చే చెత్త బండికి అందించాలని ప్రజలకు తెలి యజేయాలని తెలిపారు. సమావేశంలో సానిటరీ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం ముస్తాపేట గ్రామ పాఠశాల స్వీపర్ కుటుంబానికి గ్రామస్తులు రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. ముస్తాపేట ప్రాథమిక పాఠశాలలో చాల సంవత్సరాలుగా చాలీచాలని జీతంతో దాదాపు పది కిలోమీటర్ల దూరం నడుస్తూ సైకిల్ తొక్కుకుంటూ ఎంతో శ్రమకోర్చి తమ గ్రామ పాఠశాలలో విద్యార్థులకు సేవలందించిన స్వీపర్ మొహ్మద్ గౌస్ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందాడు. దీంతో గ్రామ పెద్దలు ఆ కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సాయం అందించి ధైర్యంగా ఉండాలని ఆయన భార్య,కుమార్తెకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాలప్ప, మాజీ ఎంపీటీసీ అంజిలయ్య గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిములు, ఎన్ సీ శివకుమార్, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనత నివారణ మాత్రల పంపిణీపై అవగాహన



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల వనరుల కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రక్తహీనత నివారణ మాత్రల పంపిణీ పై మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులకు వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీ హెచ్ సీ వైద్యులు కిరిటి , అరవింద్ మాట్లా డుతూ పాఠశాలలలో విద్యార్థులకు వీక్లీ ఐరన్ ఫోలిక్ యాసిడ్ సప్లిమెంట్స్ ను ఏ విధంగా పంపిణీ చేయాలనే అంశంపై అవగాహన కల్పిస్తూ తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పావని , మండల నోడల్ ఆఫీసర్ మనోరంజని , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల వనరుల కేంద్ర సిబ్బంది శ్రీ ప్రవీణ్ కుమార్ , హరి ప్రసాద్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పజా ఫిర్యాదులను పరిష్కరించాలి : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుంచి 8 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ, ఎస్ఐలకు సూచించారు. ఒక్క ఫిర్యాదు ఫ్యామిలీ గొడవలకు సంబంధించినది, మిగితా ఏడు ఫిర్యాదులు భూములకు సంబంధించినవి రావడం జరిగిందని, భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా ఎలాంటి ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలని ఫిర్యాదు దారులకు సూచించారు. బాధితులు తీసు కొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కా రానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

సమగ్ర స్వరూప గ్రంథావిష్కరణ

నవతెలంగాణ - నారాయణపేట



తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి,కళలు,భాష, సాహిత్యం మొదలైన అంశాలపై తెలంగాణ సారస్వత పరిషత్తు వెలువరిస్తున్న గ్రంథాల పరంపరలో సోమవారం నారాయణపేట జిల్లా సమగ్ర స్వరూప గ్రంథం ఆవిష్కరించారు. సీఎస్ఆర్ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా తెలంగాణలో చరిత్ర , సంస్కృతి పరంగా విలక్షణమైందని, దీన్ని విద్యార్థుల నుంచి పెద్దల వరకు అందరూ తప్పక అధ్యాయనం చేయాలని అన్నారు. నారాయణపేట జిల్లాలో భాష, సాహిత్యం, కళా రంగాలకు తగిన ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు తదితరులు పెద్దలు1943 సంవత్సరంలో నెలకొల్పిన సారస్వత పరిషత్తు 80 ఏళ్ళుగా తన కృషిని కొనసాగిస్తున్నదని తెలిపారు. తెలంగాణ 33 జిల్లాలు ఏర్పాటైన తర్వాత ప్రతి జిల్లాకు ఆ జిల్లా సమగ్ర సంపుటాలను అందించేందుకు ప్రణాళిక ప్రారంభించామని, ఇప్పటికే 19 జిల్లాల సమగ్ర సంపుటాలు ఆవిష్కృత మయ్యాయని వివరించారు. సాహితీవేత్త డాక్టర్ ప్రొద్దుటూరి ఎల్లారెడ్డి పాలమూరు జిల్లా సంస్థానాల సాహిత్య పోషణ గురించి సోదాహరణంగా వివరించారు. సీఎస్ఆర్ ద్వారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులునారాయణగౌడ్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ గ్రంథానికి వ్యాసాలు సమకూర్చడంలో విశేషంగా కృషిచేసి ఇటీవల దివంగతుడైన తాటి నర్సప్పకు శ్రద్ధాంజలి ఘటించారు. నారాయణపేట జిల్లా సమగ్ర స్వరూప గ్రంథం కోర్ కమిటీ సభ్యులు తాటి కృష్ణ సభను నిర్వహించగా కోర్ కమిటీ సభ్యులు రామ్మోహన్రావు, జి. కురుమన్న యాదవ్ లతో పాటు వ్యాసాలు అందించిన 40 మంది రచయితలను ఈ సందర్భంగా పరిషత్తుతరపున ప్రధానకార్యదర్శి చెన్నయ్య జ్ఞాపిక, పుస్తక ప్రతితో సత్కరించారు.

కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ - ధన్వాడ

తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ గొర్రెల కాపలా దారులు సంఘం నాయకులు అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్), మహాలింగారాయ గొర్రెల కాపరుల సొసైటీ ఆధ్వర్యంలోసోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధన్వాడ మండలం పాత పల్లి గ్రామానికి చెందిన మహాలింగరాయ గొర్రెల కాపరుల సొసైటీ తరపున 115 మంది గొర్రెల కాపరులకు గొర్రెల పంపిణీ పథకం మంజూరుకు రూ. 43,700/-లు ప్రభుత్వానికి డీడీ రూపంలో చెల్లించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం మారడంతో గొర్రెల పంపిణీ పథకం గొర్రెలు పంపిణీ చేయకుండా లబ్ధిదారులు చెల్లించిన డబ్బులు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని, లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న వారికి డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఇందుకు కలెక్టర్ స్పందించి రెండు మూడు రోజులలో డబ్బులు వారి ఖాతాలలో జమ చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బీ యాదగిరి, జిల్లా నాయకులు వై రాజు, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్)జిల్లా ఉపాధ్యక్షులు జీ. వెంకట్రాములు , గొర్రెల కాపరుల సొసైటీ నాయకులు కే కథలప్ప, శ్రీను , ఎం తిమ్మప్ప, హనుమంతు, బుడ్డప్ప, ఎర్రప్ప, రాములు, గణేష్ పాల్గొన్నారు.

కేసు నమోదు ..

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వర్ గ్రామానికి చెందిన గవినోల నరసింహారెడ్డి, అతని భార్య జయమ్మ సొంత పని మీద నారాయణపేటకు రాగ పని ముగించుకుని తిరుగు ప్రయాణంలో అంబేద్కర్ చౌరస్తా సమీపం దగ్గర వెళ్తుంటే వెనక నుంచి ఒక వ్యక్తి వాహనంపై అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి ప్రమాదవశాత్తు ఢీకొని కింద పడిపోయాడు. దీంతో అతని భార్య చేతికి గాయమై, బండి డామేజ్ కాగా ఇట్టి విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగ ఫిర్యాదు పై నారాయణపేట ఎస్ఐ వెంకటేశ్వర్లు 2024 యు/ఎస్ 125 (ఏ) (బి ఎన్ ఎస్) భారతీయ న్యాయ సంహిత చట్ట ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మరికల్ ఏ ఈ రవికాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరికల్ పట్టణంలో నారాయణపేట రోడ్డు నందు విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా అశోక్ నగర్ , దత్తు నగర్, బీసీ కాలనీ, పెట్రోల్ పంప్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది గమనించి మరికల్ మండల ప్రజలు, వినియోగదారు, రైతులు, వ్యాపారస్తులు, విద్యుత్ అధికారులు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

ప్రజావాణి ఫిర్యాదులను..
ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించటంలో అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని.సత్వరమే పరిష్కరించి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశి ంచారు. సోమవారం ప్రజావాణి హాల్లో ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత వారంలో వచ్చిన ఫిర్యాదులలో పరిష్కారం కానీ ఫిర్యాదులపై వివరణ అడిగారు. వచ్చిన ఫిర్యాదులకు పరిష్కరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో 55 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్.డీ.ఓ. మధు మోహన్, జిల్లా అధికారులు, ఏ.ఓ. నర్సింగ్ రావు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి..

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించి పేద ప్రజలకు అండగా ఉండాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను కలెక్టర్ పరిశీలించి వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి రికార్డులను పరిశీలించి సిబ్బంది గురించి ఆరా తీశారు. సరైన సమయానికి సిబ్బంది, వైద్యులు హాజరై వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అవసరమయ్యే మందులు తదితర సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.



పెండింగ్ కేసులపై సమీక్ష : ఎస్పీ

నవ తెలంగాణ - నారాయణపేట



నారాయణపేట జిల్లాలోని సీఐ, ఎస్ఐ లకు సోమవారం ఎస్పీ యోగేష్ గౌతం పెండింగ్ కేసులపై పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐ లను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు కోడికరించాలి తదితర అంశాలపై వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని, కేసుల్లో శిక్షల శాతం పెంచాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని అన్నారు. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలని కేసు నమోదు నుంచి చార్జ్ షీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి. చాలెంజిగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. దొంగతనాల కేసుల్లో ప్రతిరోజు కేసుల చేదన గురించి అన్ని కోణాల్లో సిసిటిఎన్ఎస్ లో డాటా ఎంట్రీ ప్రతిరోజూ మానిటర్ చేయాలని సంబంధిత సిఐ, ఎస్ఐలకు సూచించారు. రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్, విధులు పై సమీక్షించారు. దొంగతనాల నిర్మూలన కొరకు రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు.

విధి నిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. విపిఓలు పోలీస్ గ్రామాలలో పర్యటించి ప్రజలతో మమేకం అవుతూ సామా జిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిం చాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐ లు శివ శంకర్, రామ్ లాల్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

కొత్త క్రిమినల్ చట్టాలు అమల్లోకి : సీఐ

నవతెలంగాణ - నారాయణపేట

జులై ఒకటవ తేదీ నుంచి కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయని నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో వారు నూతన చట్టాలపై వివరించారు.ప్రభుత్వం నిర్ణయం మేరకు.. కొత్త చట్టాలైన సీఆర్పీసీ బదులు (బీఎన్ ఎస్ ఎస్) భారతీయ నాగరిక సురక్ష సంహిత, ఐపీసీ స్థానంలో (బీఎన్ఎస్) భారతీయ న్యాయ సంహిత, ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో బీఎస్ఏ భారతీయ సాక్ష్యాయ అధినియం 2023 ఈ నూతన చట్టాల ద్వారా ఇక ఎక్కడి నుంచైనా ఎఫైఆర్ నమోదు చేసే అవకాశం ఉంటుందని, పోలీస్ స్టేషన్ కి వెళ్లకుండా ఆన్‌లైన్‌లో ఎఫైఆర్ నమోదు చేసుకోవచ్చని ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ఫిర్యాదు దారుని డిజిటల్ సంతకం తప్పకుండా ఉండాలని, లేని ఎడల మూడు రోజుల్లో పోలీస్ స్టేషన్ కు వచ్చి సంతకం చేయాలని, అప్పుడు



కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆడియో వీడియో సాక్షాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. మహిళలు చిన్నారులపై జరిగిన నేరాలపై రెండు నెలల్లో దర్యాప్తు చేయాలని , ఉచితంగా ఎఫైర్ చేసి పొందే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. ప్రజలకు సరైన న్యాయం అందించి, నేరస్తులకు త్వరగా శిక్షలు వేయించడానికి ఈ చట్టాల ద్వారా అవకాశం ఉంటుందన్నారు.

ఆకస్మికంగా పోలీస్‌స్టేషన్ తనిఖీ



నవతెలంగాణ - మాగనూర్

మాగనూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సోమవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ప్రతిరోజు పోలీస్ స్టేషను పరిశుభ్రంగా ఉంచాలని పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాద పుర్యకంగా ఉంటూ వారి సమస్యలను ఓపికతో విని పరిష్కరించాలని సూచించారు. జిల్లా పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేస్తూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీసులకు సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో మంచి క్రమశిక్షణ కలిగి ఉండి సమయపాలన పాటించాలని తెలిపారు. నూతన చట్టాలు అమల్లోకి వచ్చినంత గా ప్రతి ఒక్కరు వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో కేసుల వివరాలు నమోదు చేయడం తదితర విషయాలపై అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి పిటిషన్ ను ఆన్‌లైన్లో నమోదు చేయాలని, బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని సూచించారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని సూచించారు. పెండింగ్ కేసులను సంబంధిత అధికారులతో సమన్వయం కలిగి ఉండి ప్రతి పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కర్ణాటక బార్డర్ లో ఉన్నందున న దొంగతనాలు జరిగే అవకాశం ముందును నిరంతరం నిఘా ఏర్పాటు చేసి ఆకస్మికంగా వాహనాలు తనిఖీ చేయాలని సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని గ్రామాలలోని సమస్యలు తెలుసుకుని పై అధికారులకు తెలుపుతూ ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేయాలని, గ్రామా లలో సీసీ కెమెరాలు సైబర్ నేరాల పైన ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎండీ అబ్దుల్ ఖాదర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి : సీపీఐ(ఎం)



అలంపూర్ : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలంలోని లింగనవాయి గ్రామ పంచాయతీలోని మాల వీధిలో గత కొన్ని నెల లుగా మిషన్ భగీరథ నీళ్ల పూర్తిస్థాయిలో రాకపోవడంతో కాలనీవాసులతో కలిసి సీపీఐ(ఎం) ఆధ్వ ర్యంలో సోమవారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయ కులు జీకే ఈదన్న, నాయకులు టీ నరసింహులు మాట్లాడుతూ మిషన్ భగీరథ నీరురాక ఇబ్బందులు పడుతున్నారని, సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఎన్నిసార్లు విన్నవించిన సమస్యను పరిష్కారం చేయలేదని విమర్శించారు. ఇప్పటివరకు ఇద్దరు సెక్రటరీలు మారిన సమస్య మాత్రం పరిష్కారం కాలేదన్నారు. అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పద్మమ్మ , మహేశ్వరి, సుల్తాన్ బీ, పార్వతమ్మ లక్ష్మీదేవి, మద్దిలేటి, రాముడు, సునీత ఉన్నారు.


క్రీడా పాఠశాలలో..
ప్రవేశాల కోసం 30 మంది ఎంపిక

నవతెలంగాణ - నారాయణపేట



రాష్ట్రంలోని ఆయా క్రీడా పాఠశాలలో నాలుగో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన ఎంపిక పరీక్షలో నారాయణపేట జిల్లా నుంచి 30 మంది విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శెట్టి వెంకటేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారు ఈ నెల11,12 తేదీలలో హకీం పేట క్రీడా పాఠశాలలో నిర్వహించే ఎంపిక పోటీల్లో పాల్గొనాలని సూచించారు. 11న ఉదయం అక్కడికి వెళ్లి రిపోట్ చేయాలని పేర్కొన్నారు. వీరిలో 18 మంది బాలురు ,12 మంది బాలికలు జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వివరించారు. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో ఎన్ .మహిత (మద్దూరు), ఎం.సాయి ప్రవళిక (పెద్దాపూర్), కే.హయతి (నారాయణపేట), ఉడత శ్రీవల్లి (దామరగిద్ద), వి.శ్రీలక్ష్మి (ఉజ్జల్లి), జే.అనిత (ఉజెల్లి), కే.భ్రమరాంబిక(ఉజ్జల్లి), పి.అభిజ్ఞ (మక్తల్),సత్తి సారిక (దామరగిద్ద) జ్యోతి మీనన్ (నర్వ), సింధు(మక్తల్), సి చైత్ర (కనపూర్) ఎంపికయ్యారు. బాలుర విభాగంలో భాగంలో డి లింగప్ప, (మక్తల్) కే.పవన్ కుమార్ (ఉజ్జల్లి),రాజేష్ (జక్లేర్) బి.అర్జున్ (ఉజ్జల్లి)టి. విశ్వనాథ్ (జక్లేర్),బి.అరవింద్ (మక్తల్), సి.మోహన్ (బాపనపల్లి), జి.వికాస్ (మల్కాజ్ గిరి), డి.అభినవ్ సాయి (మద్దూర్), ఎం అఖిల్ (జక్లేర్), పి. అంజనేయులు (ఉజ్జల్లి) ,జి సంతోష్ (బాపనపల్లి), యూ.శ్రావణ్ కుమార్ (మక్తల్), ఏ.సాయికిరణ్ (జాజాపూర్), జి.రోహిత్ (గుండు మాల్), జి. మణికంఠ (ఉజ్జల్లి), యశ్వంత్ గౌడ్(మాగనూర్), తిరుమలేష్ (మాగనూర్) ఎంపికయ్యారు. వీరు ఎంపికల కోసం విద్యార్థి సంబంధించిన బోనా ఫైడ్, ఆధార్ కార్డ్,బర్త్ సర్టిఫికెట్, 3వ తరగతి ప్రగతి పత్రం, 5 ఫోటోలు తీసుకుని ఉదయం 7 గంటల వరకు హాకీం పేట క్రీడా పాఠశాల వద్ద హాజరు కావాలని కోరారు.


వైద్యుల సేవలు వెలకట్టలేనివి..
- రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బాబూమియా



మక్తల్ : వైద్యుల సేవలు వెలకట్టలేనివి అని తెలంగాణ స్టేట్ ప్రైవేట్ నర్సింగ్ హోం స్టాఫ్ నర్స్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బాబూ మియా అన్నారు. మఖ్తల్ పట్టణంలోని అతిథి గృహంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ వో డాక్టర్ సౌభాగ్యలక్ష్మి తో పాటు ఇతర వైద్యులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల అనారోగ్య సమస్యలను నయం చేసే వైద్యులు దైవంతో సమానమని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే.. వైద్యులు పునర్జన్మ ఇస్తారని అన్నారు. ప్రముఖ వైద్యులు, పశ్చిమ బెంగాల్ తొలి ముఖ్యమంత్రి డాక్టర్ బీ.పీన్ చంద్రరాయ్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు.అయన సేవలకు గుర్తింపుగా భారతరత్న పురస్కారం అందుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పార్వతి, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రాణేశ్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ రాము, డాక్టర్ రాజేశ్ గౌడ్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు ఘన నివాళి

నవ తెలంగాణ - మరికల్



నారాయణపేట నియోజకవర్గం లోని మరికల్ మండల కేంద్ర ంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో అఖిలపక్షం ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్రెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వర్ధంతి సందర్భంగా దయాకర్ రెడ్డి చిత్రపటానికి ఆనంద్ కుమార్, సూర్య ప్రకాష్ ,సురేందర్ ల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నచింతకుంట మండల కేంద్రంలో నిర్వహించిన దయాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకల్లో నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి హాజరై దయాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిరుపేదలకు రోగులకు అరటిపండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బెలగొంది వీరన్న, మరికల్ మాజీ సర్పంచ్ గోవర్ధన్, సిపిఐ పేట జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్, బొంత మొగులయ్య, హరీష్ కుమార్, మోహన్ రెడ్డి, గొల్ల కృష్ణయ్య సత్యనారాయణ పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డికి ఘన నివాళి

నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఉట్కూర్ కు చెందిన పీ ఆర్ టీయూ జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి తీవ్ర అవస్థతకు గురై మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులుర్పించారు . అలాగే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజుల ఆశిరెడ్డి నివాళులర్పించారు. వీరి వెంట ఇరు పార్టీల నాయకులు , కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సత్వరమే ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (65) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్న విస్తూ అర్జీలను కలెక్టర్‌కు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలపై దృష్టి సారిస్తా : ఎస్ఐ



గట్టు : గ్రామాలపై దృష్టి సారిస్తానని ఎస్ఐ కేటీ మల్లేష్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గట్టు ఎస్ఐ కేటీ మల్లేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మైనర్లకు మోటార్ సైకిల్‌లను ఇవ్వకూడదు అలా ఇస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగకూడదని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదన్నారు. అలా నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. అనంతరం విలేకరులతో కొద్దిసేపు మండలంలోని ఉన్న గ్రామాలపై చర్చించారు.

ఎస్ఐకి ఘన సన్మానం..

గట్టు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్ఐ కేటి మల్లేష్‌ను మాజీ సింగిల్ విండో చైర్మన్ అంగడి బసవరాజు సోమవారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ గట్టు మండల ప్రజలు అందుబాటులో ఉండాలని అన్నారు.

డ్రైవర్‌లకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

భవన నిర్మాణ కార్మికుల తరహాలో డ్రైవర్లకు డ్రైవర్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఏఐఆర్ టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమ వారం వైఎస్సార్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్ల కోసం భవన నిర్మాణ కార్మికుల తరహాలో సమగ్ర చట్టం తీసుకువచ్చి రవాణా రంగ కార్మికులకు న్యాయం చేయాలని, భారత న్యాయ సంహిత చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కార్మికుల పొట్టను కొట్టే ఇలాంటి చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిట్ అండ్ రన్ కేసులో కార్మికులను జైలు పాలు చేసే ఇటువంటి చట్టాల ద్వారా రవాణా రంగం పూర్తిగా స్తంభించే అవకాశం ఉందని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను మొత్తం నడిపించే రవాణా రంగ కార్మికులకు భారత న్యాయ సంహిత 2023 లోని హిట్ అండ్ రన్ సెక్షన్ 106(1) ను అమలు చేయకూడదని డిమాండ్ చేశారు. ప్రమాదానికి గల కారణాలను పరిశీలించిన తర్వాతే చట్టపరమైన చర్యలు తీసుకోనే ప్రక్రియకు దారీ తీసే విధంగా చట్టాన్ని మార్చాలని అన్నారు . దశాబ్దాల నుంచి రవాణా రంగ కార్మికులు తీవ్ర శ్రమ దోపిడీకి గురవుతున్నారని , వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పుడున్న ఉపాధిని కూడా కొట్టే ప్రయత్నాలు జరుగుతుండడం బాధాకరమన్నారు. చట్టం ప్రకారం వెంటనే జైలు శిక్ష పడే అవకాశం ఉందని విమర్శించారు. అదే సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణంతో ఉపాధి కోల్పోయిన రవాణా రంగ కార్మికులకు నెలకు రూ.12 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చిందని , కానీ ఆ దిశగా ఇప్పటికి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో బీఎన్ఎస్ 106 (1) ను అమలు చేయమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు . కార్మిక సంఘాలతో చర్చించిన తర్వాతే హిట్ అండ్ రన్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, ముజిబ్ , రాజేష్, రాజేందర్ , వెంకటేష్, ఆటో , తుపాన్ డ్రైవర్లు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం

- ఎస్పీ శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై స్పందించి వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ టీ. శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సంద ర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వివిధ సమస్యల పై బాధితుల నుంచి వచ్చిన 16 అర్జీలను ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణి లో బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతి భద్రతల పరిస్థి తులకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలకూ వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. భూమి ఆక్రమణకు సంబందించి 8, ఇంటిని ఇతరులు ఆక్రమించడంపై 3, పంటను ధ్వంసం చేయడంపై ఒకటి, ఇంటి ప్రక్కను ప్లాట్ లో మురుగు నీరు నింపడంపై ఒకటి, వడ్డేపల్లి లోని 3 వ వార్డు లో ప్లాట్లు చేసుకొని వేసిన వెంచర్ లో వసతులు కల్పించక పోవడంపై ఒకటి, ఇతర అంశాలకు సంబంధించి రెండు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు అన్నారు. సోమవారం ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్‌పై పట్టణంలోని సీఐ కార్యాల యంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సురెన్స్, పొల్యూషన్‌లకు సంబంధించిన పత్రాలను ఖచ్చితంగా వెంట పెట్టుకోవాలని సూచించారు. రాంగ్ రూట్‌లో వాహనాలను నడుపొద్దని, నో పార్కింగ్ ఏరియాలో వాహనాలను నిలుపొద్దని, టేపు రికార్డులు వాడొద్దని, సడన్‌గా ఎలాంటి సిగ్నల్ ఇవ్వకుండా రోడ్డుపై వాహ నాలను ఆపొద్దన్నారు. ఆర్సీనెంబర్ ఖచ్చితంగా వేయించాలని, మైనర్లు వాహనాలను తొలవద్దన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, మద్యం సేవించి వాహనాలను నడపొద్దని వీటిలో ఏది అతిక్రమించినా నూతంగా ఏర్పడిన చట్టాల ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనుక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. లైసెన్స్‌లు తప్పకుండా తీసుకోవాలన్నారు. తాగి వాహనాలు నడపవద్దని,. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలను నడపాలని, ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడేలా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా హాస్టల్ పరిసరాలు

- పందుల బెడద
- రోగాల బారిన పడే అవకాశాలు
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు



నవతెలంగాణ - ఉండవల్లి

సాంఘిక సంక్షేమ హాస్టళ్ల పరిసరాల చుట్టూ అపరిశుభ్రంగా మారడంతో పందుల బెడద అధికమై విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. సోమవారం మానవపాడు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థులు హాస్టల్లో పలు సమస్యలు ఏర్పడుతున్నాయని అన్నారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని, హాస్టల్ సమీపంలో అపరిశుభ్రత కారణంగా దుర్వాసన వెదజల్లుతోందని, దీంతో దోమలు అధికమై రాత్రిపూట విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పందులకు ప్రత్యే కంగా షెడ్లు నిర్మాణం చేపట్టాలని, ఎరుకల కుటుంబాలకు ఆసరాగా నిలు వా లని, రెండు కిలోమీటర్ల దూరంలో పందులకు ప్రత్యేకంగా షెడ్డు మంజూ రు చేసి నివాసం కోసం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షా లకు పందుల సంచారంతో మెదడువాపు వచ్చే అవకాశం ఉందని, దీనికి తోడు విద్యార్థులు పలు రోగాల బారిన పడకుండా బ్లీచింగ్ పౌడర్ , వేడినీరు తాగేందుకు సహకరించాలని కోరారు. హాస్టల్లో చుట్టూ బురదమయంగా మారుతుండడంతో విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెల కొందని వాపోయారు.ఉన్నతాధికారులు స్పందించి హాస్టల్ విద్యా ర్థులకు అనుకూలంగా సీసీరోడ్డు వేయాలని, చిన్నచిన్న మరమ్మతులు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ..

ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. సోమవారం మానవపాడు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు మండల విద్యాధికారి శివప్రసాద్ అందజేశారు. పేద విద్యార్థులు పుస్తకాలు తీసు కొని పదో తర గతిలో మంచి మార్కులు సాధించి అత్యధిక ఉత్తీర్ణత సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గట్టు మండల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే
- ఎంపీటీసీ సభ్యులను సన్మానం



గట్టు : గట్టు మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.

సోమవారం గట్టు మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే హాజరై ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల పదవీ కాలం పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్ప గుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్‌ను కేటాయించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ గ్రామంలోని డంపింగ్ యార్డ్, స్మశాన వాటికలో, తడి, పొడి చెత్త, హరితహారంలో భాగంగా మొక్కలు నాటడం, వాటిని సంరక్షించాలని అని సూచించారు. తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ నేతృతంలో పార్టీలకతీతంగా అన్ని గ్రామపంచాయతీ లో అభివృద్ధిలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అమలు చేసి కార్యక్రమాలను అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తూ అన్నివర్గాల ప్రజలను ప్రభుత్వం తరపున అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తు న్నట్లు తెలిపారు. 70 ఏళ్లలో సాధ్యం కానీ అభివృద్ధి పదేళ్ల కేసీఆర్ పాలనలో సాధ్యమైందన్నారు. గతంలో గట్టు మండలం అన్ని రంగాలలో వెనుక పడే ఉండేదని, పదేళ్లలో గట్టు మండలం విద్యా , వైద్య, రంగాలతో పాటు అన్ని రంగాల్లో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలతో అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి ఎంపీపీ సర్పంచ్ , ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ, అధికారులు సమన్వయంతో కలిసి కట్టుగా పని చేసినప్పుడే గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధి జరిగిందని అన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలు నమ్మకం ఉంచి నన్ను ఎంపీటీసీగా గెలిపించి ఎమ్మెల్యే సహకారంతో ఎంపీపీగా ఎన్నికైనప్పటి నుంచి మండల అభివృద్ధికి ప్రతి గ్రామంలోని అభివృద్ధికి తన వంతు , ప్రభుత్వం ఎమ్మెల్యే సహ కారంతో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలతో పాటు విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టితో ఎమ్మెల్యే చొరవతో ప్రతి గ్రామంలో అభివృద్ధి చేసుకున్నా మన్నారు. మండల అభివృద్ధిలో అధికారులు, ప్రజా ప్రతి నిధులకు అన్ని వేళలో సహాయ, సహ కారాలు అందిస్తూ మండల అభివృద్ధికి కృషి చేయ డం జరిగిందని అన్నారు. గతంలో అక్షరాస్య తలో గట్టు మండలం చివరి స్థానంలో ఉండేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి సీఎం కేసీఆర్ పాల నలో ఎమ్మెల్యే సహకారంతో గట్టు మండలంలో అక్షరాస్యత శాతం పెంచుకున్నా మండలంలో గురు కుల పాఠశాల, కళాశాల , డిగ్రీ కళాశాల, సైన్స్ ల్యాబ్ ఇలా అన్ని విధాలుగా విద్యా పరంగా అభివృద్ధి చేసు కోవడం జరిగిందన్నారు.ఇటీవలే ప్రభుత్వ పోలీస్ ఉద్యోగాలలో మండలం నుంచి దాదాపు పదిమంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. భవిష్యత్‌లో ప్రజాప్రతినిధులకు అధికా రులు ఈవిధంగా సహాయ, సహకారాలు అందిస్తూ పరిపాలన సులభ మైన పరిపాలన ప్రజలకు అందించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యురాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి పది సంవత్సరాలు గట్టు మండల ప్రజలు నన్ను జెడ్పీటీసీగా ఎన్నుకోవడం జరిగిందని, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మండలంలో జెడ్పీటీసీగా ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే సహకారంతో గెలుపొందడం జరిగిందని, నన్ను గెలిపించిన ప్రజలందరికీ మేలు చేయాలని, ఎమ్మెల్యే సహకారంతో జెడ్పీ నిధులతో గ్రామాలలో మౌలిక సదుపాయాలకు ఏర్పాటు చేసే విధంగా గ్రామాల అభి వృద్ధికి అహర్నిశలు కృషి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటూ వారికి ఎలాంటి వారి సమస్యలను పరిష్కరిస్తూ వారికి అన్ని విధాలుగా అండగా ఉంటూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు ఎంపీపీ విజయ్ జెడ్పిటిసి బాసు శ్యామల, వైస్ ఎంపీపీ సుమతి, సింగల్ విండో చైర్మన్ చైర్మన్ వెంకటేష్, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీవో, చెన్నయ్య, తహసీల్దార్ సరిత రాణి, గట్టు మండల అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి , సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు హను మంతు నాయుడు,బీఆర్ఎస్‌నాయకులు రామాంజనేయులు, గద్వాల తిమ్మప్ప అలీ, బజారి, రాము అంగడి బసవరాజ్, గోవిందు, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సంతోష్ , నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)జిల్లా అధ్యక్షులు బీ. ఆంజనేయులు



జోగులాంబ గద్వాల : అక్రమంగా విధులనుంచి తొలగించిన కార్మికులను వెంటనే తీసుకో వాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)జిల్లా అధ్యక్షులు బీ. ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం ప్రభుత్వాసుపత్రుల కార్మికుల సమస్యలపై జూలై 3న హైదరాబాద్ డీఎంఈ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని, అలాగే గద్వాల ఆసుపత్రి లో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ధర్నా కు అనుమతి ఇవ్వాలని కోరుతూ కార్మికులు సూపరింటెండెంట్‌కు విజ్ఞప్తి నోటీస్ అందించారు. ఈ సందర్భంగా గా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు అందవలసిన జీతాలు సక్రమంగా ఇవ్వకుండా, కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై కార్మికుల్ని దోచుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వాసుపత్రుల కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 15600/-లు కాగా పీఎఫ్ , ఈఎస్ఐ కట్ అవ్వగా రూ. 13,600 రావాల్సి ఉన్నప్పటికీ కేవలం రూ.11000 మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు జీవో ప్రకారం టెండర్ పిలిచి కార్మికుల జీతాలు సక్రమంగా అందకున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకే జూలై 3 తేదీన డీఎమ్ఈ క్యాంపు ఆఫీసులో ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పీఎఫ్ సక్రమంగా చెల్లించటం లేదని, కాంట్రాక్టు లేబర్ చట్టం ప్రకారం నాలుగు పండుగ సెలవులు, నాలుగు జాతీయ సెలవులు, 16 వరకు ఆర్జిత సెలవులు అందవలసి ఉన్నప్పటికీ ఏ ఆసుపత్రిలో కూడా కార్మికులకు సెలవులు ఇవ్వకుండా వారిని శ్రమదోపిడీకి గురి చేయుచున్నారని విమర్శించారు. కాంట్రాక్టర్ల అవినీతిని అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టిందికే జూలై 3 తేదీన కోటి డీఎంఈ కార్యాలయంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో విడుదల చేసి అమలు చేయకుండా నిర్లక్ష్యం చేసిన జీవో నెంబర్ 21ని అమలు చేయాలని, కార్మికులకు కనీస వేత నాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, కిందిస్థాయి కార్మికుల అక్రమ తొలయింపును అరికట్టాలని, కార్మికులపై కాంట్రాక్టర్లు, అధికారుల వేధింపుల్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, సూపర్ వైజర్స్ బాషా, నాగరాజు, యూనియన్ రాష్ట్ర సమితి సభ్యులు చామంతి, లక్ష్మణ్, నరసింహ, కార్మికులు పరుశరామ్, సుధాకర్, ఏఐటీయూసీ నాయకులు బుల్లెట్ వెంకట్ రెడ్డి, లక్ష్మి, బాష, కన్న, వెంకటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి

- జిల్లా యువ నాయకుడు బండారీ సునంద్



గట్టు : జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని గద్వాల జిల్లా యువ నాయకుడు బండారీ సునంద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రూప్-1 మెయిన్స్ ఎలిజిబిలిటీ 1:100కు పెంచాలన్నారు. గ్రూప్-2లో 2వేలు, గ్రూప్-3లో 3000 ఉద్యోగాలు కలపాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, 25వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలని అన్నారు. నిరుద్యోగులు డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేస్తుంటే పోలీస్‌లు అరెస్ట్ చేయడం సరికాదన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యో గులతో మాట్లాడకుండా మౌనంగా ఎందుకు ఉన్నట్టు చెప్పాలన్నారు. కాంగ్రెసు పార్టీ అధికారంలో కి వచ్చింది అంటే నిరుద్యుగుల 90శాతం పాత్ర ఉందని, ముఖ్యమంత్రి మీ మౌనం ఎంటి ఇంతకీ చెప్పాలన్నారు. మీరు తెలంగాణలో నిరుపేద కుటుంబంలో పుట్టి హాస్టల్‌లో ఉంటె మీకు తెలు స్తుంది మా బాధ ఏంటో అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మౌనం వీడి నిరుద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక యువ నాయకుడు ప్రవీణ్ కుమార్, ఉదయ్‌లు ఉన్నారు.

ప్రజావాణిలో రైతు ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణిలో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన జోగులాంబ గద్వాల జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం చోటుచేసుకుంది. అల్లంపూర్ నియోజకవర్గం, అయిజ మండలం, గుడిదొడ్డి గ్రామంలో రైతు పరశురాముడుకు చెందిన సర్వే నం బర్ 321లో 5ఎకరాల భూమిని ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేశారని, ఈ విషయాన్ని అయిజా తహసీల్దార్, జిల్లా కలెక్టర్‌కు పలు సందర్భాల్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరూ కూడా పట్టించుకోకపోవడంతో కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి ముందు రైతు పరశురాముడు తనవెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు.

చట్టాన్ని రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం. వెంకటేశ్వర్లు



నవతెలంగాణ - ఉండవల్లి

భారత న్యాయ సహిత చట్టాన్ని కార్మికులతో చర్చించిన తర్వాతనే అమలు చేయాలని సీఐ టీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం అలంపూర్ చౌరస్తాలో రవాణా రంగ కార్మికులతో చట్టంలో ఉన్న లొసుగులను సవరించాలని తదితర డిమాండ్లతో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత న్యాయ సహిత చట్టంలోని హిట్ అండ్ రన్ 106 వన్ సెక్షన్ ను కార్మిక సంఘాలతో మేధావులతో చర్చించిన తర్వాతే దేశంలో అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడ పోయి ఏకపక్షం చట్టాన్ని అమలు చేయడం సరికాదన్నారు. ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో సమగ్రంగా పరిశీలించిన తర్వాతే చర్యలు తీసుకోవాలని కోరారు . కొన్ని శబ్దాల తర్వాత దేశ రవాణా రంగానికి కార్మికుల కోసం ఇలాంటి చట్టాలు చేయలేదని అన్నారు. మరి సంక్షేమం కోసం చట్టాలు చేయకపోగా ఉన్న చట్టాలను రద్దు చేసి వారి భద్రతను గాలికి వదిలేయడం సరికాదన్నారు. కేంద్రం తెచ్చిన ఈ సమగ్ర చట్టాన్ని రాష్ట్రప్రభుత్వం అమలు చేయాలని స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రవాణ రంగ కార్మికులకు కూడా సమగ్ర చట్టం తీసుకొచ్చి వారి భద్రత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి , రఫీ , ప్రసాద్ రెడ్డి, రాము , విజయ్, ప్రకాష్ , శివ రాముడు, సుభాష్ , తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ సీఐటీయూ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విలేకరులకు ఘన సన్మానం



గట్టు : మండలంలోని మహిళా సమైక్య భవనంలో ఎంపీపీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విలేకరులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం గట్టు మండలంలోని వివిధ పత్రికలో పనిచేస్తున్న విలేకరులను శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు .కార్యక్రమంలో జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంతు నాయుడు , ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు,మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఈనాడు , సాక్షి , ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణ , మన తెలంగాణ , నవ తెలంగాణ , జనం సాక్షి , మెట్రో , సూర్య తదితర పత్రిక విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌సీ సెంటర్‌లకు అప్పగించండి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళా శక్తి పథకంలో భాగంగా ప్రతి గ్రామంలో ఒక కొత్త మీసేవ ను ఇచ్చే విషయంలో ఈ పథకాన్ని డిజిటల్ కామన్ సర్వీస్ సెంటర్లకే మీసేవ లాగిన్లు ఇవ్వాలని జోగులాంబ గద్వాల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లుకి సీ ఎస్ సీ వీఎల్ఈలు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కామన్ సర్వీస్ సెంటర్ ఆపరేటర్లు పోలన్న , విష్ణు, రామాంజనేయులు , దాదావలి బీముడు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - ధరూర్

గద్వాల పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త మైనార్టీ నాయకుడు మాలిమ్ ఖయ్యూం అనారోగ్య కారణంగా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బండ్ల చంద్రశేఖర్ రెడ్డి అక్కడికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయన వెంట అతికూర్ రెహమాన్, ముజాహిద్, మహమ్మద్ ఇక్బాల్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తదితరులు ఉన్నారు.